www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -238 సోమవారం 1 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## కొండగట్టు లో అగ్నిప్రమాదం



-31బొమ్మల దుకాణాలు పూర్తిగా దగ్ధం

-మేడారం సమ్మక్క జాతర కోసం నిల్వ ఉంచిన సరుకు బూడిద పాలు

-విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణమని ప్రాథమిక నిర్ధారణ

**రాయికల్ పట్టణం, నవంబర్ 30,ప్రజావినికిడి ,**
జగిత్యాల జిల్లా మల్యాల్ మండలం కొండగట్టు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో శనివారం రాత్రి ఘోర అగ్నిప్రమాదం సంభవించింది ఈ దుర్ఘటనలో దాదాపు 31 బొమ్మల దుకాణాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి వ్యాపారులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారుగత రాత్రి 11:30 గంటలనుండి 12గంటల సమయంలో కొండగట్టు ఘాట్ రోడ్డులోని అభయ హనుమాన్ విగ్రహం నుంచి ప్రధాన రహదారి కరీంనగర్ నేషనల్ హైవే 563 జగిత్యాల వరకు ఉన్న బొమ్మల దుకాణాల్లో మంటలు చెలరేగాయి ఫిబ్రవరీ లో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకుని మిగతా 2లో...



# కోర్, ప్యూర్, రేర్

## రాష్ట్రాన్ని మూడు భాగాలుగా మెరుగైన భవిష్యత్ కోసం

ఆదాయాన్ని పెంచుతాం పేదలకు పంచుతాం

అందరి భాగస్వామ్యంతో విజన్ డాక్యుమెంట్

: మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్‌పై సమీక్ష

మంత్రులతో కలిసి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

హైదరాబాద్ **, నవంబర్ 30,ప్రజావినికిడి ,**
'మా దార్శనికతే మా ప్రణాళిక.. మా పాలసీల ద్వారా ఆదాయాన్ని పెంచుతాం, పేదలకు పంచుతాం%ొ%' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా పలు రంగాలపై రూపొందించిన పారదర్శక విధానాలను ఈనెల 8,9 తేదీల్లో నిర్వహించబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా జాతికి అంకితం చేయబోతున్నామని ఆయన తెలిపారు. మెరుగైన




భవిష్యత్ కోసం రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్ అనే మూడు భాగాలుగా విభజించామని వెల్లడించారు. 2047 నాటికి మూడు ట్రిలియన్‌ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా అన్ని రంగాలకు ప్రత్యేక విధానాలను, విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని చెప్పారు. వాటి రూపకల్పనలో అందరినీ భాగస్వాములను చేశామని వివరించారు. మిగతా 2లో...

## భూ కుంభకోణంపై స్పందించండి రాహుల్.. !

లేదంటే మీకూ.. భాగస్వామ్యం ఉన్నట్టే: కేటీఆర్



హైదరాబాద్, **, నవంబర్ 30,ప్రజావినికిడి ,**
హైదరాబాద్‌లో రూ.5లక్షల కోట్ల విలువైన భూ కుంభకోణానికి సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని, దీనిపై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ తక్షణం స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హెచ్ఐఎల్‌టీపీ).. వెనక పెద్ద కుంభకోణం ఉందని వివరిస్తూ.. రాహుల్‌కు ఆదివారం ఆయన ఓ బహిరంగ లేఖ రాశారు. దీనిపై మౌనంగా ఉంటే రాహుల్‌కూ ఈ అవినీతిలో భాగస్వామ్యం ఉందని భావించాల్సి వస్తుందని పేర్కొన్నారు.

## పల్లెపోరు.. నామినేషన్ల జోరు

తొలి విడతలోని 4,236 సర్పంచ్ స్థానాలకు 25,654 నామినేషన్లు

37,440 వార్డు మెంబర్ స్థానాలకు 82,276 నామినేషన్లు

సర్పంచ్‌కు సగటును ఆరుగురు, వార్డు సభ్యునికి సగటున ఇద్దరు పోటీ

నామినేషన్ ఉపసంహరణకు 3వ తేదీ తుది గడువు




## బలహీనపడిన 'దిత్వా'


అయినప్పటికీ ఏపీకి భారీ వర్ష సూచన

ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు

నెల్లూరు, అన్నమయ్య జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక

న్యూఢిల్లీ, **, నవంబర్ 30,ప్రజావినికిడి ,**
నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుపాను తీవ్రవాయుగుండంగా బలహీనపడింది. శ్రీలంక తీరాన్ని తాకిన అనంతరం ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ బలహీనపడినట్టు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. అయితే, దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీమిగతా 2లో...



## భారత అంతరిక్షానికి ఇన్ఫినిటీ ఉత్సాహం

దేశ యువశక్తికి 'స్కైరూట్ ఇన్ఫినిటీ' క్యాంపస్ ప్రతిబింబం

'మన్ కీ బాత్'లో హైదరాబాద్ స్టార్టప్‌పై మోదీ ప్రశంసలు

న్యూఢిల్లీ,**, నవంబర్ 30,ప్రజావినికిడి ,**
భారతదేశ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థకు.. హైదరాబాద్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్ కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ కేంద్రం దేశంలోని నవీన ఆలోచన, ఆవిష్కరణ, యువశక్తికి ప్రతిబింబంగా నిలిచిందని కొనియాడారు. 128వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన.. హైదరాబాద్‌కు చెంది న ఈ స్టార్టప్ సంస్థపై ప్రసశంసలు కురిపించారు. అలాగే.మిగతా 2లో...



# ప్రజల్లోనే ఉండండి

## ప్రభుత్వ మంచిని వివరించండి

: టీడీపీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం



టీడీపీ శ్రేణులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్

ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపు

దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అందిస్తున్నామని స్పష్టీకరణ

గత పాలకుల విధ్వంసం, నిధుల మళ్లింపుపై విస్తృత చర్చ జరగాలన్న సీఎం

పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులతో సముచిత గౌరవం ఇస్తామని హామీ

అమరావతి **, నవంబర్ 30,ప్రజావినికిడి ,**
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారి మద్దతు కూడగట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వ విధానం 'పొలిటికల్ గవర్నెన్స్' అని, సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా నేతలు, కార్యకర్తలు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతల నుంచి బూత్ స్థాయి కార్యకర్తల వరకు అందరితో ఆయన ఆదివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలపై డిసెంబర్ నెల క్యాలెండర్‌ను విడుదల చేశారు.
పెన్షన్ల పంపిణీ కార్యక్రమంపై చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రతినెలా 1వ తేదీన ఎలాంటి ఆటంకం లేకుండా పెన్షన్లు అందిస్తున్నాం. కేటగిరీల వారీగా రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. వృద్ధులకు ఏటా రూ.48 వేలు, డయాలసిస్ రోగులకు రూ.1.20 లక్షలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.1.80 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందుతోంది.మిగతా 2లో...

# నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు

సభ సజావుగా సాగేందుకు సహకరించాలి : అఖిలపక్షంతో కేంద్రం

వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయనున్న ప్రతిపక్షాలు



న్యూఢిల్లీ, **, నవంబర్ 30,ప్రజావినికిడి ,**
పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నేటి (సోమవారం) నుంచి ప్రారంభంకానున్నాయి. డిసెంబర్ 1 నుంచి 19 వరకు ఈ సమావేశాలు జరుగనున్నాయి. ఢిల్లీలో బాంబు పేలుడు, బీహార్ ఎన్నికల ఫలితాల తరువాత మొదటిసారిగా ఉభయసభలు సమావేశం కానున్నాయి. అలాగే రాజ్యసభ సభ చైర్మన్‌గా తొలిసారి సీపీ రాధాకృష్ణన్ సభాధ్యక్షత వహించనున్నారు. కాగా మొత్తం 15 రోజులపాటు జరిగే ఈ సమావేశాలు వాడీవేడిగా కొనసాగే అవకాశాలున్నాయి. పార్లమెంట్ ఉభయ సభల్లో కొత్తగా మిగతా 2లో...

# కోర్, ప్యూర్, రేర్

(మొదటి పేజీ తరువాయి)
'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ -2047'పై ఆదివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్య మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)కి చెందిన ప్రొఫెసర్లు విజన్ డాక్యుమెంట్‌పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులతో కలిసి సీఎం గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ%%% గ్లోబల్ సమ్మిట్‌ను ఘనంగా నిర్వహించటం ద్వారా బడా పెట్టుబడులను ఆకర్షిస్తామని, తద్వారా రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు.2034 నాటికి ఒక ట్రిలియన్, 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. ఇందుకోసం రూపొందించిన ప్రత్యేక పాలసీలను చూసిన వారెవరైనా.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టకపోతే ఏదో కోల్పోయామని భావించే విధంగా పరిస్థితిని కల్పిస్తామని వ్యాఖ్యానించారు. అభివృద్ధిలో పొరుగు రాష్ట్రాలతో కాదు..చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లతో పోటీ పడతామని చెప్పారు. గతానుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలను భవిష్యత్ ప్రణాళికగా మార్చుకుని రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన భవిష్యత్తును అందిస్తామని సీఎం తెలిపారు. సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా అందిస్తామని అన్నారు. తెలంగాణ రైజింగ్ -2047-విజన్ డాక్యుమెంట్ రూపకల్పన కోసం వివిధ రంగాలకు చెందిన నిపుణులు, వివిధ శాఖల అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో పాటు నిటి అయోగ్, ఐఎస్‌బీ సహకారం తీసుకున్నామని చెప్పారు.పాలసీలంటే పారదర్శకంగా ఉండాలిగానీ వాటికి పెరాలసిస్ (పక్షవాతం) రాకూడదు, అలా వస్తే రాష్ట్రానికి నష్టదాయకమని హెచ్చరించారు. పాలసీ పెరాసిస్ వల్ల పెట్టుబడులకు రక్షణ కొరవడి, అభివృద్ధికి విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ, బెంగళూరు, ముంబై తదితర మెట్రో నగరాలు కాలుష్యం, శాంతిభద్రతల వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయని సీఎం గుర్తు చేశారు. భవిష్యత్తులో హైదరాబాద్‌కు, తెలంగాణకు అలాంటి సమస్యలు రాకుండా ఉండేందుకు విజన్ డాక్యుమెంట్‌లో పలు అంశాలు పొందుపరిచినట్టు ఆయన వివరించారు. తెలంగాణ భవిష్యత్‌ను మరింత మెరుగుపరచటం కోసం రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఓఆర్‌ఆర్ లోపల ఉన్న ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకామని (క్యూర్)గాను, ఓఆర్‌ఆర్ నుంచి ట్రిబుల్ ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని ఫెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్)గాను, ట్రిబుల్‌ఆర్ అవతల నుంచి తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న ప్రాంతాన్ని రూరల్ అగ్రి రీజియన్ ఎకామని (రేర్)గానూ విడగొట్టి, వాటికి అవసరమైన ప్రణాళికలను రూపొందినట్టు తెలిపారు.
క్యూర్ ప్రాంతాన్ని పూర్తిగా సర్వీస్ సెక్టార్‌గా మార్చి సంపూర్ణ కాలుష్యరహితంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఇందుకనుగుణంగా పరిశ్రమలను ఓఆర్‌ఆర్ అవతలికి తరలిస్తున్నట్టు చెప్పారు. వరదల సమస్యను తగ్గించేందుకు ఈ ప్రాంతాన్ని ఒక యూనిట్ తీసుకుంటామని, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో విస్తరణ తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నామని వివరించారు. ఇప్పటికే కేంద్రం ట్రిబుల్‌ఆర్‌తోపాటు, బుల్లెట్ ట్రైన్లకు సూత్రప్రాయంగా అంగీకరించిందని సీఎం చెప్పారు. ఒక ప్రాంత అభివృద్ధికి రవాణా కీలకమని, అందుకే రాష్ట్రంలో హైవే, పోర్ట్, ఎయిర్ కనెక్టివిటీని పెంచబోతున్నట్టు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలలో నూతనంగా విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్టు చెప్పారు. దీంతో ఇతర దేశాల నుంచి మన రాష్ట్రానికి దిగుమతులతోపాటు మన ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు వీలు కలుగుతుందని అన్నారు. ప్యూర్ పరిధి 360 కిలోమీటర్లు కాగా ఇక్కడ మెట్రోతోపాటు ఫార్మా తదితర కంపెనీల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు.
రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకామనీ (రేర్)లో భాగంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని రేవంత్ రెడ్డి వివరించారు. ఇందుకోసం వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహిస్తామని తెలిపారు. విత్తనాలు, కూరగాయలు, పండ్లు పండించటానికి అనువైన భూములు కలిగిన రాష్ట్రం మనదని విశ్లేషించారు. అందుకనుగుణంగా వ్యవసాయానికి అరుదైన పాలసీని ప్రకటించబోతున్నట్టు చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తీసుకున్న విధానాలతో దేశంలో ఆకలి సమస్య తీరి, మిగులు ఉత్పత్తి స్థాయికి చేరామన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో పౌష్టికాహార సమస్య ఉందనీ, ప్రతీ పౌరుడికి నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సి ఉందని తెలిపారు. అదే విధంగా విద్య అందరికి అందుబాటులోకి వచ్చిందనీ, ఇక నాణ్యమైన, సాంకేతిక విద్యను అందించాల్సిన తమపై ఉందని చెప్పారు. ఇందుకోసం విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నామని వెల్లడించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా ఐదు ఉండగా, తాము అనుసరించబోయే విధానాల వల్ల భవిష్యత్తులో అది పది శాతానికి పెరుగుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# కొండగట్టు లో అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారులు భారీ ఎత్తున బొమ్మలను కొనుగోలు చేసి దుకాణాల్లో నిల్వ ఉంచారు ఒక్కో దుకాణంలో రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల విలువైన సామగ్రి ఉన్నట్లు తెలుస్తోందిప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునేసరికి దుకాణాలు పూర్తిగా కాలిపోయాయి తమ కళ్లెదుటే సర్వస్వం కాలిపోవడంతో వ్యాపారులు కన్నీరుమున్నీరుగా విలపించారు వారి రోదనలతో ఆ ప్రాంతంలో దద్దరిల్లిది విషాద ఛాయలు అలుముకున్నాయిమల్యాల, ధర్మపురి సీఐలు రవి, రాంనర్సింహారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు పోలీస్ లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)
మొత్తం 10 బిల్లులతో సహా నాలుగు ఆర్థిక సవరణ బిల్లులు, కాలం చెల్లిన మొత్తం 120 చట్టాలను రద్దు చేసే బిల్లు, హౌం, అణుశక్తి, విద్య, రహదారులకు చెందిన మరో ఐదు కీలక బిల్లులను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది.అణుశక్తిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చట్టం చేసేందుకు బిల్లును సభ ముందుకు తీసుకురానుంది. అలాగే దేశంలో నేషనల్ హైవేలు (జాతీయ రహదారులు) వేగవంతంగా పూర్తయ్యేలా పారదర్శకతో కూడిన భూసేకరణ కోసం కీలకమైన చట్ట సవరణ బిల్లుపై ఆలోచన చేస్తోంది. శాస్త్ర, సాంకేతిక విద్యాసంస్థలు, పరిశోధన రంగం, ఉన్నత విద్యలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యంగా, సమన్వయంతో పనిచేసేందుకు భారత ఉన్నత విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసే దిశలో కీలక బిల్లును తీసుకురానుంది. వీటితో పాటు గత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టి పార్లమెంట్ సెలెక్ట్ కమిటీల పరిశీలనకు పంపిన మరో రెండు బిల్లులను కూడా ఈ సమావేశాల్లో ఆమోదించనున్నట్టు తెలిసింది.సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదివారం పార్లమెంట్ హౌస్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి కేంద్ర ప్రభుత్వం తరపున సీనియర్ మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, కేంద్ర మంత్రి అనూప్రియా పటేల్ పాల్గొన్నారు. ప్రతిపక్షం తరపున కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేష్, గౌరవ్ గొగోరు, ప్రమోద్ తివారీ, ఎస్‌పీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్, ఆర్‌జేడీకి చెందిన మనోజ్ ఝా, డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ, టీఆర్ బాలు, టీఎంసీకి చెందిన డెరెక్ ఓ'బ్రియన్, కళ్యాణ్ బెనర్జీ, సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్, ఎన్‌సీపీ ఎంపీ ఫౌజియా ఖాన్, ఐయుఎంఎల్ ఎంపీ ఈటి మొహమ్మద్ బషీర్, టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జనసేన ఎంపీ బాల శౌరి, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ కెఆర్ సురేశ్ రెడ్డి, కమల్‌హాసన్‌తో పాటు మొత్తం 36 పార్టీల నుంచి 50 మంది నేతలు పాల్గొన్నారు. దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రతిపక్షాలను కేంద్ర ప్రభుత్వం కోరింది.

# బలహీనపడిన 'దిత్వా'

(మొదటి పేజీ తరువాయి)
నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.
ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, గత 6 గంటల్లో తుపాను గంటకు 5 కిలోమీటర్ల వేగంతో కదులుతూ బలహీనపడిందని తెలిపారు. సోమవారం ఉదయానికి ఇది మరింత బలహీనపడి సాధారణ వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. తుపాను ప్రభావంతో సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 45 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.వర్షాల హెచ్చరికల నేపథ్యంలో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చని అధికారులు తెలిపారు.ముందుజాగ్రత్త చర్యగా నెల్లూరు, అన్నమయ్య జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వం సోమవారం సెలవు ప్రకటించింది. మరోవైపు, తిరుమలలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో శ్రీవారి భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ప్రభుత్వ యంత్రాంగం సూచించింది. ఎన్డీఆర్ఎఫ్, పోలీసు బృందాలను సిద్ధంగా ఉంచారు.

# పల్లెపోరు..నామినేషన్ల జోరు

**తొలి విడతలోని 4,236 సర్పంచ్ స్థానాలకు 25,654 నామినేషన్లు**

**37,440 వార్డు మెంబర్ స్థానాలకు 82,276 నామినేషన్లు**

**సర్పంచ్‌కు సగటును ఆరుగురు, వార్డు సభ్యునికి సగటున ఇద్దరు పోటీ**

**నామినేషన్ ఉపసంహరణకు 3వ తేదీ తుది గడువు**




హైదరాబాద్, , **నవంబర్ 30,ప్రజావినికిడి** ,తెలంగాణ పల్లెపోరులో నామినేషన్ల జోరు కనబడుతోంది. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పెద్ద సంఖ్యలో నామినేషన్లు వచ్చాయి. ఒక్కో సర్పంచ్ స్థానానికి సగటును ఆరుగురు అభ్యర్థులు ఎన్నికల్లో తలపడుతున్నారు. వార్డు సభ్యులను స్థానాలను చూస్తే.. ఒక్కో స్థానానికి సగటున 2.2మంది పోటీలో ఉన్నారు. తొలివిడత ఎన్నికలు జరిగే 189మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ శనివారంతో ముగిసింది. మూడు రోజులు పాటు సాగిన ఈ ప్రక్రియలో ఆయా స్థానాలకు 25,654 మంది నామినేషన్లు సమర్పించారు. తొలి రెండు రోజుల్లో 8,198 మంది నామినేషన్లు వేయగా, చివరి రోజు 17,940మంది నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే, తొలి విడతకు సంబంధించి 37.440 వార్డు సభ్యుల స్థానాలకు తొలిరెండు రోజుల్లో 11,680, చివరిరోజు 70,596 మొత్తం 82,276 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నామినేషన్లకు సంబంధించి అన్ని చోట్ల నేడు, రేపు అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం ఉంటుంది. మూడో తేదీ నామినేషన్ల ఉపసంహరణకు గడువు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక అదే రోజు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలను ఎన్నికల అధికారులు ప్రకటిస్తారు.
రెండో విడత ఎన్నికల్లో భాగంగా 4,333 సర్పంచ్, 33,350వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. మంగళవారం వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అనంతరం 3న పరిశీలన, 4న వినతుల స్వీకరణ, 5న అప్పీళ్ల పరిశీలన చేపడతారు. ఈనెల 6న ఉపసంహరణ, పోటీలో ఉన్నవారి తుది జాబితాను ప్రకటిస్తారు. 14న పోలింగ్ నిర్వహించి అదే రోజున ఫలితాలను ప్రకటిస్తారు.

# భూ కుంభకోణంపై స్పందించండి రాహుల్.. !

(మొదటి పేజీ తరువాయి)
బాలానగర్, జీడిమెట్ల, సనత్ నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రాపురం, హయత్‌నగర్ వంటి కీలక క్లస్టర్‌లలో ఉపాధి కల్పన ను ప్రోత్సహించడానికి.. రాయితీ ధరలకే గత ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని తెలిపారు. హెచ్‌ఐఎల్‌టీపీ కింద.. ఇప్పుడు లక్షల కోట్ల విలువైన భూములను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం సూచించే విలువలో, కేవలం 30శాతం చెల్లించి వాణిజ్య లేదా నివాస జోన్‌లుగా మార్చుకోవచ్చని చెబుతున్నారని అన్నారు. ప్రజలకు దక్కాల్సిన ఈ విలువైన ఆస్తులను నామమాత్రపు ధరకు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేలా ఈ విధానం ఉందని ఆరోపించారు. ఈ మొత్తం పాలసీలో దాగున్న రాజకీయ అవినీతి అనేక ప్రశ్నలను లేవనెత్తుతోందన్నారు. తన బహిరంగలేఖకు రాహుల్ ఇచ్చే సమాధానం తెలంగాణ ప్రయోజనాలు కాపాడేలా ఉంటుందా?..లేక ప్రజల ఆస్తులను దోచుకుంటున్న నేతలకు అండగా నిలబడేలా ఉంటుందా? అన్నది ప్రజలు గమనిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు.

# సర్ గడువు వారం పొడిగింపు

న్యూఢిల్లీ, , **నవంబర్ 30,ప్రజావినికిడి** , తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే(సర్) ప్రక్రియ గడువును ఎన్నికల కమిషన్(ఈసీ) ఒక వారం పొడిగించింది. చాలా తక్కువ వ్యవధి ఇవ్వడం వల్ల క్షేత్రస్థాయి ఎన్నికల అధికారులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో ఈసీ ఆదివారం ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఎన్యూమరేషన్ ఫారాలను ఈనెల(డిసెంబరు) 4వ తేదీ వరకు పంపిణీ చేయాల్సి ఉండగా, దాన్ని 11వ తేదీ వరకు పొడిగించినట్టు ఆదివారం ఒక ప్రకటనలో ఈసీ వెల్లడించింది. అలాగే, ముసాయిదా ఓటర్ల జాబితాను డిసెంబరు 9న ప్రచురించాల్సి ఉండగా, 16న ప్రచురించనున్నట్టు తెలిపింది. ఓటర్ల తుది జాబితాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న విడుదల చేయాల్సి ఉండగా, ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నట్టు వెల్లడించింది.

**సర్ కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇవీ..**

అండమాన్-నికోబార్ దీవులు, లక్షద్వీప్, ఛత్తీసగఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, యూపీ, పశ్చిమబెంగాల్‌లలో సర్ ప్రక్రియ కొనసాగుతోంది. వీటిలో తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, బెంగాల్‌లలో 2026లో ఎన్నికలు జరుగనున్నాయి. అసోంలోనూ 2026లోనే ఎన్నికలు జరుగనున్నప్పటికీ ఆ రాష్ట్రానికి విడిగా సర్ ప్రక్రియను ప్రకటించారు. పుట్టిన ప్రదేశాన్ని పరిశీలించి విదేశీ అక్రమ వలసదారులను ఏరివేయడమే సర్ ప్రధాన లక్ష్యం. కాగా, ఇంత తక్కువ గడువులో సర్ ప్రక్రియ పూర్తి చేయడం సాధ్యం కాదని ఈసీ గ్రహించిందని కాంగ్రెస్ పేర్కొంది. ఆదివారం ఢిల్లీలో కాంగ్రెస్ నాయకుడు ప్రమోద్ తివారీ విలేకరులతో మాట్లాడుతూ ఈసీ అహాన్ని వీడాలన్నారు. .

# ప్రజల్లోనే ఉండండి

(మొదటి పేజీ తరువాయి)
ఇప్పటివరకు కేవలం పెన్షన్ల కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు చేశాం. ఇది దేశంలోనే అతిపెద్ద నగదు బదిలీ (డీబీటీ) కార్యక్రమం. గత 17 నెలలుగా నేనూ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాను. ఇంత మంచి చేస్తుంటే, చేసిన మంచిని వివరంగా చెబితే ప్రజలు ఇక కూటమితోనే ఉంటారు... ఇతర పార్టీల వైపు చూడనే చూడరు" అని ఆయన స్పష్టం చేశారు.
పార్టీ కోసం త్యాగాలు చేసిన కార్యకర్తలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "పార్టీనే సర్వస్వంగా భావించి ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన కార్యకర్తలు ఎందరో ఉన్నారు. వారి సేవలను గుర్తిస్తున్నాం. పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవిస్తాం. కార్యకర్తల మనోభీష్టం మేరకే నాయకత్వం ముందుకు వెళుతుంది. మనకున్న 12 లక్షల మంది కుటుంబ సాధికార సారథులు, 46 వేల బూత్ కమిటీలు ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని ఆయన పిలుపునిచ్చారు.గత ప్రభుత్వ వైఫల్యాలను, విధ్వంసాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. "గత పాలకుల విధ్వంసం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాజకీయ కక్షతో నీరు-చెట్టు, ఉపాధి హామీ బిల్లులను కూడా నిలిపేశారు. మేం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను మంజూరు చేయించాం. ఇళ్ల పథకంలోనూ నిధులు దారి మళ్లించారు. వారి తప్పులను సరిదిద్దుతూ, ఉగాది నాటికి మరో 5 లక్షల ఇళ్లను పేదలకు అందిస్తాం. అర్హులైన ప్రతి పేదవాడికీ సొంతింటి కలను నెరవేర్చడమే మా లక్ష్యం. ఈ విధ్వంసంపై ప్రజల్లో ఇంకా చర్చ జరగాలి" అని అన్నారు.డిసెంబర్ 3న రైతు సేవా కేంద్రాల్లో వర్క్‌షాప్‌లు, 5వ తేదీన జరిగే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ విధానాలను వివరించాలని ఆదేశించారు. కొన్నిచోట్ల అనర్హులు పెన్షన్లు పొందుతున్నారని, అయితే అర్హులైన ఒక్కరికి కూడా అన్యాయం జరగదని, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని చంద్రబాబు కోరారు.

# భారత అంతరిక్షానికి ఇన్ఫినిటీ ఉత్సాహం

(మొదటి పేజీ తరువాయి)
ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ 'మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ (ఎంఆర్‌వో)' సౌకర్యాన్ని ఇటీవలే హైదరాబాద్‌లో ప్రారంభించినట్టు వెల్లడించారు. విమాన నిర్వహణ, మరమ్మత్తు, పునఃపరిశీలన రంగంలో మనదేశం కీలక ముందడుగు వేసిందన్నారు. అలాగే.. 'వోకల్ ఫర్-లోకల్'ను ప్రోత్సహించే క్రమంలో.. పలు దేశాల ప్రధానులకు కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ నైపుణ్యాన్ని పరిచయం చేశానని, వివిధ కళాకృతులను వారికి బహూకరించానని వెల్లడించారు. "మీరంతా 'వోకల్ ఫర్ లోకల్' అనే మంత్రాన్ని పాటించాలి" అని జి-20 శిఖరాగ్ర సమావేశాల్లో వివిధ దేశాల ప్రతినిధులు, నాయకులను కోరినట్టు తెలిపారు. "మన దేశప్రజల తరఫున వారికి బహుమతులు అందించేటప్పుడు ఈ భావనను దృష్టిలో ఉంచుకున్నాను. జి-20 సందర్భంగా జపాన్ ప్రధానికి వెండి బుద్ధుడి ప్రతిరూపాన్ని బహూకరించాను. అది తెలంగాణలోని కరీంనగర్‌కు చెందిన ప్రసిద్ధ సిల్వర్ క్రాఫ్ట్ నైపుణ్యాన్ని ఆవిష్కరిస్తుంది. అలాగే.. ఇటలీ ప్రధానికి పూల ఆకృతులతో కూడిన వెండి అద్దం బహుమతిగా ఇచ్చాను. అది కరీంనగర్ సంప్రదాయ లోహ శిల్పకళా నైపుణ్యానికి నిదర్శనం. ఇలా పలు దేశాధి నేతలకు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన అద్భుతమైన కళా రూపాలను బహూకరించాను. భారతీయ హస్తకళలు, కళలు, సంప్రదాయాల గురించి ప్రపంచానికి అవగాహన కల్పించడం, మన చేతివృత్తులవారి ప్రతిభను ప్రపంచానికి అందించడం నా లక్ష్యం. రాబోయే రోజుల్లో క్రిస్మస్, నూతన సంవత్సర షాపింగ్‌లో 'వోకల్ ఫర్ లోకల్' అనే మంత్రాన్ని గుర్తుంచుకోండి. దేశంలో తయారు చేసిన వాటిని మాత్రమే కొనండి. దేశప్రజలు కష్టపడి తయారుచేసిన వాటిని మాత్ర మే అమ్మండి' అని మోదీ పిలుపునిచ్చారు. యువత అంకితభావం వికసిత్ భారత్‌కు గొప్ప బలమని నరేంద్ర మోదీ తెలిపారు. "సోషల్ మీడియాలో ఒక వీడియో కొన్ని రోజుల కిందట నా దృష్టి ని ఆకర్షించింది. ఈ వీడియో ఇస్రో నిర్వహించిన ఒక ప్రత్యేకమైన డ్రోన్ పోటీకి సంబంధించింది. ఈ వీడియోలో దేశ యువత ముఖ్యంగా మన జెన్-జీ అంగారక గ్రహ వాతావరణంలో డ్రోన్‌లను ఎగరవేసేందుకు ప్రయత్నిస్తోంది. వారి ప్రయత్నాలు ఫలించలేదు. కానీ, పుణె నుంచి వచ్చిన యువకుల బృందం ఈ పోటీలో కొంతమేరకు విజయాన్ని సా ధించింది. వారి డ్రోన్ కూడా చాలాసార్లు పడిపోయి కూలిపోయినా పట్టు వదలలేదు. చాలా ప్రయత్నాల తర్వాత ఈ బృందం డ్రోన్ అంగారక గ్రహ వాతావరణంలో కొంతసేపు ఎగరగలిగింది. ఈ వీడియో చూస్తున్నప్పుడు నాకు మరొక దృశ్యం గుర్తుకు వచ్చింది. చంద్రయాన్-2తో సంబంధం తెగిపోయినప్పుడు.. యావద్దేశం.. ప్రధానంగా శాస్త్రవేత్తలు కొద్దిక్షణాలు నిరాశకు లోనయ్యారు. కానీ, ఆ వైఫల్యం వారిని నిలువరించలేదు. చంద్రయాన్-3 విజయగాథను అదే రోజు రచించడం మొదలుపెట్టారు. చంద్రయాన్-3 ల్యాండ్ అయిన క్షణం.. వైఫల్యాన్ని అధిగమించిన తర్వాత సాధించిన ఆత్మవిశ్వాస విజయం. సోషల్ మీడియాలో చూసిన ఆ వీడియోలో కనిపించిన యువకుల కళ్లలోనూ నేను అదే మెరుపును చూశాను. యువతరం చూపే ఈ అంకితభావం 'వికసిత్ భారత్'కు గొప్ప బలం' అని ప్రధాని మోదీ ప్రశంసించారు.

# నిలోఫర్, ఎం.ఎన్.జే ఆస్పత్రుల వద్ద 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్ అన్నదానం



**ప్రజావినికిడి,(హైదరాబాద్):ప్రతినిధినవంబర్ 30,** హైదరాబాద్ లోని నిలోఫర్ దవాఖాన లో అన్నదానం ఆకలితో అల్లాడుతున్న వారికి,ఆసు పత్రిలో రోగులకు సహాయకులుగా వచ్చిన వారికి అండగా నిలుస్తూ 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ ఆధ్వర్యంలో నిలోఫర్,ఎంఎన్ జె ఆస్పత్రుల వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రుల వద్దకు వచ్చిన 300 మందికి పైగా పేదలకు,రోగుల సహాయకులకు భోజనం అందించారు.సీనియర్ జర్నలిస్ట్ అంజలి, ఆర్జే రాజ్,నటుడు విజయ భాస్కర్,గాంధీ మిర్యాల,శ్రీదేవి తదితరులు పాల్గొని పేదలకు అన్నం వడ్డించారు.ప్రతి ఆదివారం హైదరాబాద్‌లోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిరాటంకంగా ఈ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పేదలు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఈ సేవలను కొనసాగిస్తున్నామని ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ తెలిపారు. వాలెంటీర్స్ చైతన్య రాజు లక్ష్మణ్ సైదులు బాలకృష పూరషోత్తం పాల్గొన్నారు.ఈ నిరంతర సేవ కార్యక్రమంలో వాలంటీర్లుగా పాల్గొనాలనుకునే వారు లేదా ఈ సేవలకు సహకరించాలనుకునే వారు ఈ ఫోన్:-87908 15527 తమను సంప్రదించాలని కోరారు.

# రెడ్డి సంఘం చెంగిచెర్ల నూతన కమిటీ ఏకగ్రీవం



**ప్రజావినికిడి,(మేడిపల్లి):** చెంగిచర్ల రెడ్డి సంఘము నూతన కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం కార్యక్రమం ముగిసింది. రెడ్డి సంఘం చెంగిచర్ల ఆడక్ కమిటీ మోతే రఘు తిరుపతిరెడ్డి, చిర్ర శ్రీధర్ రెడ్డి, జితేందర్ రెడ్డి,డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, ఆధ్వర్యంలో నూతన రెడ్డి సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.గౌరవ అధ్యక్షులు బొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి,కేతిరెడ్డి శశిధర్ రెడ్డి,అధ్యక్షులు బండం వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు సిఎచ్.మోహన్ రెడ్డి,ఆర్.రాజేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పి.శేఖర్ రెడ్డి,కోశాధికారి సి. రఘుపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చందర్ గౌడ్,బింగి జంగయ్య యాదవ్, కోఆప్షన్ మెంబర్ రంగా బ్రహ్మన్న గౌడ్ నూతన కమిటీని శాలువతో సత్కరించినారు. నూతన రెడ్డి సంఘం కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమం రెడ్డి సంఘం చెంగిచెర్ల కమిటీ సభ్యులు,రెడ్డి సంఘం కుటుంబ బంధువులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

## మల్లాపూర్ లో స్పెషల్ యాక్షన్ టీంల ఫుట్ మార్చ్





**ప్రజావినికిడి,(కొత్తూర్):** మండలంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్ట పోలీస్ బందోబస్తు చేపట్టామని కొత్తూరు సీఐ నర్సయ్య అన్నారు.ఆదివారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ లో సీఐ నర్సయ్య ఆధ్వర్యంలో స్పెషల్ యాక్షన్ టీంలు ఫుట్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ,ఎన్నికలల్లో పోటీ చేసే అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు,ఎవరైనా సోషల్ మీడియా ద్వారా సామాజిక మధ్యమాల్లో విద్వేషపూరిత వాక్యాలు,రెచ్చగొట్టే పోస్టులను పెట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు ఫోటోలు,వీడియోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు సిఐ నర్సయ్య చెప్పారు.ఎవరి వ్యక్తిగత విషయాలపై పోస్ట్ చేయకుండా సిద్ధాంతం పరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు సత్యశిల్లారెడ్డి, గోపాలకృష్ణ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా సీఎం పర్యటన

## ఎస్ఈసీకి తెలంగాణ జాగృతి ఫిర్యాదు



హైదరాబాద్, నవంబరు 30 గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రాల్లో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ప్రభుత్వ సొమ్మును ఉపయోగించి సీఎం ప్రచారం చేస్తున్నారని ఆమె ఆదివారం నాడు 'ఎక్స్' వేదికగా విమర్శించారు. పట్టణాల్లోని సీఎం సభలకు ప్రభుత్వ సొమ్ముతో గ్రామీణ ప్రాంత ప్రజలను తరలిస్తున్నారని ఆక్షేపించారు. ప్రజాధనాన్ని అక్రమంగా ఖర్చుచేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని, తక్షణమే ఎన్నికల నియమావళిని అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ అంశంపై తెలంగాణ జాగృతి నేతలు ఆదివారం రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతిపత్రం సమర్పించారు. సీఎం రేవంత్ పర్యటనలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# శ్రీరాం నగర్ కాలనీలో ముఖ ద్వారము ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..





**ప్రజావినికిడి ,(ఎల్బీనగర్):**

ఆదివారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరాం నగర్ కాలనీలో నిర్మించిన ముఖ ద్వారము ప్రారంభోత్సవ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి అలాగే స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం యస్.చల్మా రెడ్డి కాలనీ వాసులతో కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,మా బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ లో వారి సొంత నిధుల్లో నుంచి శ్రీరామ్ నగర్ కాలనీ ముఖద్వారం నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,ట్రెజరర్ రవీందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రసాద్,నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లారెడ్డి,భూపతిరెడ్డి, వెంకట్ రెడ్డి, సలహాదారులు రంగారెడ్డి,కృష్ణ, రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ, పుష్పాల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,రాము గౌడ్, మాజీ సెకరెటరీ ఆర్ ఎల్ నాయక్, నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి,కృష్ణారెడ్డి, హనుమంత్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శేఖర్,ధర్మేందర్ రెడ్డి, వినోద్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి మరియు పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రావు,పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# గుణం లో శ్రీరాముడు, సేవలో శ్రీకృష్ణుడు మన చందు నాయక్

**ఈసారి కూడా సర్పంచ్ గా**

**చందు నాయక్ గెలుపు**

**పోయినసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం ఈ సారి కూడా మళ్ళీ అతన్నే ఎన్నుకుంటాం**

**బ్రహ్మరథం పడుతున్న ఉప్పరిగడ్డ గ్రామ ప్రజలు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామం లో ఎన్నికల వేడి మొదలైంది. పోయినసారి ఎన్నికల్లో చందు నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ ప్రజలు.ఈసారి కూడా అతనికే గ్రామ ప్రజలు పెద్దఎత్తున మద్దతూ తెలుపుతూ అతన్నే సర్పంచ్ గా గెలిపించుకునేందుకు రెడీ అవుతున్నారు. ఉప్పరిగడ్డ గ్రామం పై పూర్తి అవగాహనా కలిగి ఉన్న నాయకుడిగా గ్రామం అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి గ్రామాన్ని అభివృద్ధి.. పదంలో ముందుకు తీసుకొచ్చిన నాయకుడిగా చందు నాయక్ కు మంచి పేరుంది. గ్రామం లో ఏ సమస్యలు ఉన్న ముందుండి కొట్లాడి సమస్య ను పరిష్కరించే నైపుణ్యం ఉన్న నాయకుడిగా చందు నాయక్ కు పేరుంది.ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ, ప్రజలు ఎల్లప్పుడూ, నాపై నమ్మకం తో ఆశీర్వదిస్తూ నన్ను ముందుకు నడుపుతూ నాకు చెదోడు వాదోడు గా ఉంటూ నాకు అవకాశం కల్పిస్తున్నందుకు వారికి ఎప్పుడు కృతజ్ఞుడనై ఉంటానని గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడుతానని తెలిపారు.

## నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమీక్ష సమావేశం





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఆదివారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని పది కాలనీల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల కోరిక మేరకు సెవెన్ హిల్స్ కాలనీ నందు ఎర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ జేఏసీ కమిటీలో (సెవెన్ హిల్స్ కాలనీ,స్వాతి గార్డెన్స్,ద్వారక నగర్,డీ.పీ.నగర్, హిమపురి కాలనీ 1%ం% 2,సౌత్ ఎండ్ పార్క్,సహారా,జడ్జెస్ కాలనీ,చండీశ్వర్ కాలనీ,ప్రెస్ కాలనీ) వాసుల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ,పక్కన ఉన్న డంపింగ్ యార్డు వల్ల తీవ్రమైన దుర్వాసన రావడం వల్ల చర్మ వ్యాధులు,శ్వాసకోశ సమస్యలు భయంకరంగా వ్యాప్తి చెందుతున్నాయని తెలియజేశారు.ముఖ్యంగా రాత్రిపూట రహస్యంగా కెమికల్ వ్యర్థాలు నాలాలో చేరుస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,గతంలో అట్టి డంపింగ్ యార్డు చుట్టుపక్కల ప్రాంతంలో అధికారులచే ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిశీలనలు చేపట్టామని,షెడ్ల స్థితిగతులపై నివేదికలు సేకరించారని గుర్తు చేశారు.అలాగే పరిసర కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించామని తెలిపారు.కానీ ప్రస్తుతం అక్కడ సీ.సీ.కెమెరాలు పనిచేయడం లేదని అన్నారు.మళ్లీ అధికారులతో చర్చించి మరొక్కమారు గోడౌన్స్ పరిశీలించడం జరుగుతుంది అని అన్నారు.అలాగే ప్రస్తుతం అక్కడ నిలిచివున్న పొల్యూషన్ నీరు మోటర్ల ద్వారా తొలగించడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.అలాగే మీ యొక్క స్థానికుల సహకరం కూడా ఎంతో ముఖ్యం అని తెలిపారు.ఇక్కడ వ్యర్థ రసాయనాలు వేదజల్లే వాహనాలు మీరు పట్టుకొని స్థానిక అధికారులకు,అలాగే మాకు కూడా సమాచారం ఇస్తే అట్టి వాటిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే కొన్ని రోజుల క్రితం ఇక్కడ జరుగుతున్న పరిస్థితులను హైడ్రా,పొల్యూషన్, హైలా, జీ.హెచ్.ఎం.సీ,ఫారెస్ట్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చాలా వరకు దుర్గంధ వాసన లేకుండా చేయడం జరిగిందని తెలిపారు.అలాగే ఇట్టి ఓపెన్ డ్రైన్స్ నిర్మాణ పనుల్లో భాగంగా దాదాపు ఏడు కోట్ల యాబై లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు.అట్టి పనులు ఇప్పటికే ప్రారంభం కావడం జరిగింది అని అట్టి పనులు సకాలంలో పూర్తి అయితే చుట్టుపక్కల కాలనీవాసులకు దుర్గంధం నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు.ఇట్టి డ్రైన్స్ నిర్మాణ పనుల్లో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని పనులు చేయడం జరుగుతుందని,అలాగే అట్టి డ్రైన్స్ నిర్మాణ పనుల్లో పలువురు కాలనీవాసులకు కొంతమేర ఇబ్బందులు జరుగుతాయి కావున మీరు కూడా తమ వంతు సహాయ,సహకారాలు అధికారులకు అందివ్వాలని కోరారు.దానికి గాను కాలనీవాసులు తప్పకుండా మా యొక్క సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, జగదీష్ యాదవ్,సతీశ్ యాదవ్,పలువురు కాలనీ వాసులు జెఏసీ అధ్యక్షులు కత్తుల రాంబాబు, రమేష్,చంద్రారెడ్డి, అంజయ్య, జనార్ధన్,బిక్షం, యాదగిరి, రాజేష్,మధుసూదన్ రెడ్డి,రవికిరణ్ చారి,గోపీకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్మాయిపేట బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రవిశంకర్ నామినేషన్ దాఖలు

**- రెండో విడత నామినేషన్ల పర్వం ప్రారంభం.. నామినేషన్లు దాఖలు**

**- హోరాహోరీగా కొనసాగనున్న స్థానిక సమరపోరు**




**ఆందోల్ ,నవంబర్ 30,ప్రజావినికిడి ,** సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో భాగంగా ఆదివారం నుంచి రెండో విడత ప్రక్రియ ప్రారంభం అయింది. ముందుగానే క్లస్టర్ వారిగా నోటిఫికేషన్ విడుదల చేసిన ఓటర్ జాబితా.. అనంతరం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ మొదలైంది. ఈ ప్రక్రియ మూడు రోజులపాటు కొనసాగునుంది. ఆందోల్ మండలం కు సంబంధించి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రవిశంకర్ నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు స్థానాలకు సంబంధించి వార్డ్ బరి లో నిలిచే అభ్యర్థులు సైతం వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ పత్రాలు సమర్పించిన వారితో పాటు పలువురు నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

# సాయిబాన్ పేట్ బి ఆర్ఎస్ పార్టీసర్పంచ్ అభ్యర్థిగా నాగిరెడ్డి నామినేషన్ దాఖలు

**-రెండో విడత నామినేషన్ల పర్వం ప్రారంభం.. నామినేషన్లు దాఖలు**

**-ఓరాహోరీగా కొనసాగనున్న స్థానిక సమరపోరు**



**ఆందోల్ , నవంబర్ 30,ప్రజావినికిడి ,**
సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో భాగంగా ఆదివారం నుంచి రెండో విడత ప్రక్రియ ప్రారంభం అయింది. ముందుగానే క్లస్టర్ వారిగా నోటిఫికేషన్ విడుదల చేసిన ఓటర్ జాబితా.. అనంతరం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ మొదలైంది. ఈ ప్రక్రియ మూడు రోజులపాటు కొనసాగునుంది. ఆందోల్ మండలం కు సంబంధించి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నాగిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు స్థానాలకు సంబంధించి వార్డ్ బరి లో నిలిచే అభ్యర్థులు సైతం వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ పత్రాలు సమర్పించిన వారితో పాటు పలువురు నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

# కొండగట్టులో ప్రమాదం 26 ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలు దగ్ధం

**జగిత్యాల జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జనార్ధన్ పరామర్శ**

**రాయికల్ , నవంబర్ 30,ప్రజావినికిడి ,**
జగిత్యాల జిల్లా మల్యాల మండలం, కొండగట్టులో శనివారం రాత్రి ప్రమాదవశావత్తు జరిగిన కరెంటు సర్క్యూట్ కారణంగా వరుసగా ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలకు మంటలు అంటుకొని భారీ అగ్నిప్రదం చోటుచేసుకుంది కారణంగా వరుసగా ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలకు మంటలు అంటుకొని భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది ఈ ఘటనలో మొత్తం 26 దుకాణాలు పూర్తి గా దగ్ధం కాగా వ్యాపారులకు లక్షల రూపాయల నష్టం సంభవించింది సమాచారం అందుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ బెక్కం జనార్ధన్ ఘటన స్థలానికి చేరుకొని దగ్ధమైన దుకాణాలను స్వయంగా పరిశీలించారు వ్యాపారులను పరిమర్శించిన వారు వారి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా బెక్కంజనార్ధన్ మాట్లాడుతూ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని పోలీసులకు ఆదేశించినట్లు తెలిపారు దుకాణదారులకు విద్యుత్ శాఖ మరియు రెవెన్యూ శాఖల ద్వారా ప్రభుత్వ స్థాయి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు



# రాహుల్ ప్రజాదరణను చూసి కేంద్రం భయపడుతోంది..

**అందుకే తప్పుడు కేసులు పెడుతోంది: మహేశ్ గౌడ్**




న్యూఢిల్లీ,, **నవంబర్ 30,ప్రజావినికిడి** ,దేశ ప్రజల్లో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. సోనియా, రాహుల్‌పై తాజాగా మరో ఎఫ్ఐఆర్ నమోదు కావడమే దీనికి తిరుగులేని సాక్ష్యమని ఆదివారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. రాహుల్‌ను రాజకీయంగా సవాల్ చేయలేక కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తూ బీజేపీ సర్కారు ఆయనపై తప్పుడు కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసుపై దశాబ్ద కాలంగా విచారణ సంస్థలు దర్యాప్తు చేస్తున్నా ఒక్క ఆరోపణనూ నిరూపించలేకపోయాయన్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజల హక్కులు, సత్యం కోసం రాహుల్‌గాంధీ పోరాటం చేస్తున్నారని, అందుకే ఆయనంటే బీజేపీకి భయమని చెప్పారు. బెదిరింపులకు కాంగ్రెస్ ఏనాటికీ తలొగ్గబోదన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో డాక్టర్

## అధికా లాభాల పేరుతో ఉన్నది ఊడ్చివేత

హైదరాబాద్,, **నవంబర్ 30,ప్రజావినికిడి ,**
సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ఓ డాక్టర్ సర్వం పోగట్టుకున్నాడు. మోసాలను అడ్డుకునేందుకు పోలీసులు ఎన్నో రకాలు చర్యలు తీసుకున్నప్పటికీ సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో దూసుకుపోతున్నారు. ప్రజలను మోసం చేస్తూ భారీగా డబ్బులను కొట్టేస్తున్నారు. తమ మాయ మాటలతో ప్రజల బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను ఈజీగా సొంతం చేసుకుంటున్నారు. యాప్‌లను, కొత్త లింక్‌లను ఓపెన్ చేయొద్దని, ఓటీపీలు చెప్పవద్దని పోలీసులు పదే పదే చెబుతున్నారు. అయినా కూడా సైబర్ నేరగాళ్లు రోజుకో రకం మోసాలకు తెరతీస్తున్నారు. తాజాగా తెలంగాణలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఓ డాక్టర్..సైబర్ నేరగాళ్ల వలలో పడి పెద్ద మొత్తంలో నగదును పోగుట్టుకున్నాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ డాక్టర్‌ను సైబర్ కేటుగాళు



ఎంతో ఈజీగా ట్రాప్ చేశారు. పెట్టుబడుల పేరుతో దాదాపు రూ.14 కోట్లను స్వాహా చేశారు. సదరు నేరగాళ్లు డాక్టర్‌ను సోషల్ మీడియా ద్వారా సంప్రదించారు. మోనిక మాధవన్ పేరుతో ఫేస్‌బుక్‌లో డాక్టర్‌కు మెసేజ్ చేశారు. ఆపై నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్ లింక్ పంపించారు నేరగాళ్లు. చాలా పెద్ద మొత్తంలో లాభాలు వచ్చాయని డాక్టర్‌ను నమ్మించారు. అయితే డబ్బు విత్ డ్రా చేయాలంటే ట్యాక్స్ కట్టాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. మొదట డాక్టర్ దానిని పట్టించుకోకపోవడంతో ట్యాక్స్ పే చేయాల్సిందే అంటూ అతడిపై సైబర్ నేరగాళ్లు తీవ్ర ఒత్తడి తీసుకొచ్చారు. ఇక డబ్బులు భారీగా వస్తాయన్న భ్రమలో డాక్టర్ కూడా వచ్చే డబ్బు కోసం ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లకు సమర్పించుకున్నాడు. తాను ట్యాక్స్ పే చేసినప్పటికీ అవతలి నుంచి ఎలాంటి నగదు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించాడు. వెంటనే సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన సైబర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాక్టర్‌కు వచ్చిన మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరు పంపారు? అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఏది ఏమైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీ మొత్తంలో నగదును పోగుట్టుకోవద్దని ప్రజలకు సైబర్ పోలీసులు మరోసారి హెచ్చరించారు.

# స్పందించే హృదయాలు ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధలకు దుప్పట్ల పంపిణీ..





**ప్రజావినికిడి,(రాజమండ్రి):**
స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, పలువురు మిత్రుల ఆర్థిక సాయంతో, తెలుగు రాష్ట్రాలలోని ముఖ్యమైన పట్టణాలందు, అనాధలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ,అందరి మన్ననలను చూరగొంటున్నారు. ఇటీవలే,కడప జిల్లా, జమ్మలమడుగు నందు ప్రారంభించిన ఈ కార్యక్రమంలో, తిరుపతి,మార్కాపురం, మైలవరం, రాజమండ్రి పట్టణాలలో,రోడ్ల పక్క, ఫుట్ పాత్ లపై,రైల్వే స్టేషన్లు, దేవాలయాల ఆవరణాలందు నిదురించే,అనాధలకు దుప్పట్లు పంపిణీ చేశామని,స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు.త్వరలో, వైజాగ్ విజయవాడ, హైదరాబాద్ వంటి ప్రముఖ నగరాలతో పాటు,ముఖ్యమైన పట్టణాలందు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక మిత్రులు,ముఖ పుస్తక మిత్రులు,రిటైర్డ్ ఉద్యోగులు, ఆర్థికంగా సహకరిస్తున్నారని, అలాగే ఆయా ప్రాంతాల యందు, హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, ముఖపుస్తక మిత్రులు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేశారు. సహకరించిన, తిరుపతికి చెందిన, నిర్మల రాయల్స్,జయ కృష్ణ,జమ్మలమడుగు కు చెందిన,అన్నపురెడ్డి రాణి,నలబల విశ్వనాథ్, నందలూరు కు చెందిన,డేవిడ్ కళ్యాణ్ రాజ్, మార్కాపురంకు చెందిన,సోమేశుల గీత భవాని,ఎర్రగుంట్ల కొండమ్మ,రాజమండ్రికి చెందిన,కోపల్లె వెంకట శేషగిరి రావు,ప్రభా ప్రసాద్,జగదీష్, సత్య,తదితరులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# సిమ్ లేకుండా వచ్చే కాల్స్‌కు చెక్

**కమ్యూనికేషన్ యాప్స్ కట్టడికి రంగం సిద్ధం -సిమ్ బైండింగ్ తప్పనిసరి చేస్తూ కేంద్రం ఆదేశాలు**

న్యూఢిల్లీ, , **నవంబర్ 30,ప్రజావినికిడి ,**
సైబర్ నేరగాళ్లు వెబ్, ఇతర వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, అర్టటై వంటి కమ్యూనికేషన్ యాప్స్ ద్వారా కాల్స్ చేయకుండా కట్టడికి కేంద్రం రంగంలోకి దిగింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. సిమ్ బైండింగ్‌ను తప్పనిసరి చేసింది. అంటే డివైజ్‌లో సిమ్ కార్డు ఉంటేనే యాప్ సర్వీసులను పనిచేసేలా చూడాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ సూచించింది. టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025లో భాగంగా యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలందించే సంస్థలకు తాజాగా డాట్ ఈ ఆదేశాలు జారీ చేసింది. కమ్యూనికేషన్ యాప్స్ దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్ కార్డుతో అనుసంధానం అయ్యేలా చూడడం ఈ రూల్ ముఖ్య ఉద్దేశం. 90 రోజుల్లో ఈ నిబంధనలను అమలు చేయాలని పేర్కొంది. కొత్త నిబందనల ప్రకారం.. కమ్యూనికేషన్ యాప్స్‌ను టెలి కమ్యూనికేషన్ ఐడెంటిఫై యూజర్ ఎంటిటీస్గా పేర్కొంటారు. యూజర్ ఏ సిమ్‌తో అయితే అకౌంట్ రిజిస్టర్ చేశారో, ఆ సిమ్ మాత్రమే ఆ ఫోన్‌లో ఉంటేనే యాప్ పని చేస్తుంది. సిమ్ తీసేస్తే



లేదా ఫోన్ మార్చితే యాప్ ఆటోమాటిక్‌గా లాగౌట్ అవుతుంది. ఒకవేళ యూజర్ వెబ్ బ్రౌజర్‌లో ఈ సేవలను ఉపయోగిస్తే.. సదరు ప్లాట్‌ఫామ్ ప్రతి ఆరు గంటలకు లాగౌట్ అయ్యేలా చూడాలి. మళ్లీ సేవలు పొందాలంటే క్యూఆర్ కోడ్ ద్వారా లాగిన్ అవ్వాల్సి ఉంటుంది.ప్రస్తుతం యాప్ ఇన్‌స్టలేషన్ సమయంలోనే సిమ్‌కార్డును ధ్రువీకరించుకుంటున్నారు. ఒకవేళ సదరు డివైజ్ నుంచి సిమ్‌కార్డు తొలగించినా, డీయాక్టివేట్ చేసినా సేవలు మాత్రం కొనసాగుతున్నాయి. దీంతో ఇతర దేశాల్లో ఉండే సైబర్ నేరగాళ్లు యాప్స్‌ను వినియోగించుకోవడం సాధ్యమవుతోంది. సిమ్ బైండింగ్ నిబంధనల వల్ల మోసపూరిత కార్యకలాపాలు తగ్గుతాయని సైబర్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వీటిని వాట్సప్, టెలిగ్రామ్ వంటి సంస్థలు ఎలా అమలు చేస్తాయో చూడాలి. ఎవరైతే డీయాక్టివేట్ అయిన సిమ్‌కార్డుతో వాట్సప్ వంటి యాప్స్‌ను వినియోగిస్తున్నారో వారు కూడా ఈ నిబంధనల వల్ల సేవలు పొందలేరు. ప్రస్తుతం యూపీఐ పేమెంట్ యాప్స్ సిమ్ ఉంటేనే సేవలందిస్తున్నాయి.

# బస్సు ప్రమాదాలపై ఎన్ హెచ్చార్సీ స్పందన.. రాష్ట్రాలకు కీలక ఆదేశాల జారీ

**నిబంధనలకు అనుగుణంగాలేని బస్సులను పక్కన పెట్టాలని ఆదేశం**

న్యూఢిల్లీ, , **నవంబర్ 30,ప్రజావినికిడి ,**
దూరప్రాంతాలకు వెళ్లే స్లీపర్ బస్సుల విషయంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్చార్సీ) రాష్ట్రాలకు కీలక సూచనలు జారీ చేసింది. వరుస బస్సు ప్రమాదాల నేపథ్యంలో ప్రయాణికుల భద్రతపై మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్న ట్రావెల్ ఏజెన్సీల పట్ల కఠినంగా వ్యవహరించాలని, రూల్స్ కు అనుగుణంగా లేని బస్సులను పక్కన పెట్టాలని మార్గదర్శకాలు జారీ చేసింది. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదంతో పాటు దేశవ్యాప్తంగా పలుచోట్ల రన్నింగ్ బస్సుల్లో మంటలు ఎగిసిపడి ప్రయాణికులు చనిపోయిన విషయం తెలిసిందే.

ఈ ప్రమాదాల నేపథ్యంలో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పలువురు జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో తాజాగా మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ప్రైవేటు బస్సుల్లో భద్రతపై జాతీయ రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక సూచనలు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను పక్కన పెట్టేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు మార్గదర్శకాలు జారీ చేసింది.

దూరప్రాంతాలకు వెళ్లే స్లీపర్ బస్సుల్లో సగానికి పైగా ఏసీ బస్సులే. బస్సు లోపలి భాగం ఇరుకుగా ఉండడంతో ప్రమాదం జరిగినపుడు వెంటనే బయటపడే అవకాశం తక్కువ.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌ను వెంటాడుతాం

**హైదరాబాద్:** విద్యా, ఉద్యోగాలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. శుక్రవారం గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు, యువజన, బీసీ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి ఆర్.కృష్ణయ్య నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఆయన మాట్లాడుతూ.42శాతం రిజర్వేషన్లపై ప్రతి దశలోనూ సీఎం రేవంత్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో జీఓ46ను తీసుకొచ్చి బీసీలను ప్రభుత్వం దగా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



రానున్న పార్లమెంటు సమావేశాల్లో 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేలా త్వరలో తాము ప్రధాని నరేంద్రమోదీని కలిసి విన్నవిస్తామన్నారు. బీసీ రిజర్వేషన్లపై త్వరలో పరేడ్‌మైదానంలో లక్షలాది మందితో కలిసి భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు.తద్వారా కాంగ్రెస్ సర్కారును ఎండగడతామన్నారు. అప్పటికీ స్పందించని పక్షంలో ఢిల్లీలోని జంతర్‌మంత్ వద్ద ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, డాక్టర్ అరుణ్‌కుమార్, బీసీ రాష్ట్ర ప్రతినిధులు కొండా దేవన్న, నీలా వెంకటేశ్, భూమన్నగౌడ్, గుజ్జ సత్యం, రాజేందర్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పది పై పరేషాన్ ఆ టీచర్లకు పరీక్షే

**హైదరాబాద్ :** పదో తరగతి పరీక్షలు జిల్లాలోని ప్రైవేట్ ఉపాధ్యాయులకు సవాల్‌గా మారాయి. ప్రతి సబ్జెక్టులో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని పలు విద్యాసంస్థల యాజమాన్యాలు ఆదేశాలు జారీచే స్తున్న తరుణంలో టీచర్లు సతమతమవుతున్నారు. తరగతి గదిలో పాఠాలు బోధిస్తుండడంతోపాటు విద్యార్థులు ఇంటికి వెళ్లిన తర్వాత వారితో ఫోన్‌లో మాట్లాడడం, సందేహాలను నివృత్తి చేయడం లాంటివి చేస్తుండడం ఆసక్తికరంగా మారింది.2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ఎస్‌ఎస్‌సీ బోర్డు కొన్ని రోజుల క్రితం విడుదల చేసింది. వచ్చే ఏడాది మార్చి 27 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో అటు పాఠశాలలో, ఇటు ఇంటిలో విద్యార్థులపై టీచర్లు, తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించారు.సబ్జెక్టుల్లో ఫెయిలైతే చర్యలు పదో తరగతి పరీక్షలు విద్యార్థుల కంటే వారికి పాఠాలు బోధించే టీచర్లకే సవాల్‌గా మారినట్లు కనిపిస్తోంది. ఇందుకు పలు పాఠశాలల్లో యాజమాన్యాలు పెడుతున్న కండీషన్లే ఉదాహరణగా నిలుస్తున్నాయి. సబ్జెక్టుల్లో వందశాతం పాస్‌కావడంతో పాటు విద్యార్థులు బైకి బై మార్కులు సాధించేందుకు కృషి చేసిన టీచర్లకు ప్రత్యేక బహుమతులు ఇస్తామని, వేతనాల పెంపు కచ్చితంగా చేస్తామని హామీ ఇస్తున్నారు.విద్యార్థులు ఫెయిలైతే అందుకు బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు తెలిసింది. ప్రైవేట్ టీచర్లకు ఆయా యాజమాన్యాలు జారీ చేసిన హెచ్చరికల మాదిరిగానే విద్యాశాఖాధికారులూ సర్కారు ఉపాధ్యాయులకు సూచిస్తున్నారు. పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు.



# నగరంలో మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లు

**హైదరాబాద్:** నగరానికి ఉపాధికోసం వచ్చే కార్మికులకు ఇందిరమ్మ క్యాంటీన్లు ఎంతగానో దోహదపడ్డాయని, ఈ క్యాంటీన్లను నిరుపేద ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కోరారు. కవాడిగూడ కల్పన థియేటర్ వద్ద, బాగ్‌లింగంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్‌లను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు.అలాగే పొదుపు మహిళా సభ్యులు మరిన్ని గ్రూపులు పెంచాలని, త్వరలో వడ్డీలేని బ్యాంక్ రుణాలు ఇప్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఇందిరమ్మ క్యాంటీన్లను మహిళా పొదుపు గ్రూపు సభ్యులకు అప్పగించి, వారి ఆర్థిక స్వావలంభనకు తోడ్పాడుటను అందిస్తామని తెలిపారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో అవసరమైన చోట ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ నగరంలోని పేదల ఆకలి తీర్చడానికి గత ప్రభుత్వం ప్రారంభించిన భోజన కేంద్రాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా క్యాంటీన్ల వద్ద కార్మికులు, ప్రజలతో కలిసి మంత్రి పొన్నం, మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డి, కార్పొరేటర్లు జి.రచనశ్రీ, కె.రవిచారి, గౌసుద్దీన్, బీఆర్‌ఎస్ నాయకులు ముఠాజైసింహ, బీజేపీ నాయకులు జి.వెంకటేష్, మాజీ కార్పొరేటర్లు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.




# కేసీఆర్ అన్ని పార్టీలతో జై తెలంగాణ అనిపించారు

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్‌లో జరిగిన దీక్షా దివస్ వేడుకల్లో మాజీ మంత్రి , ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేతలు, శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి, జయశంకర్ సార్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుడూ. .అహిం సా మార్గంలో గాంధీ దేశానికి స్వాతం త్ర్యం తీసుకొచ్చారు.ప్రత్యేక రాష్ట్రం తీసుకు రావడం ఒక చరిత్ర. 1969 లోనే తెలం గాణ ఉద్యమం పురుడుపోసుకుంది . 2001లో కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటై న బీఆర్‌ఎస్ పార్టీతోనే తెలంగాణ ఏర్పడిం దన్నారు. తెలంగాణ సాధించాలనే సంకల్పం, చిత్తశుద్ధితో కేసీఆర్ పోరాడా రు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి మన రాష్ట్రం తెలంగాణ సాధించుకోవాలనే తపనతో కేసీఆర్ పోరాడారు. కేసీఆర్ అన్ని పార్టీలతో జై తెలంగాణ అనిపించారు. కేసీఆర్ పుణ్యంతోనే అనేకమందికి పదవులు వరించాయని%ా% అవి కేసీఆర్ భిక్ష అని అన్నారు.కేసీఆర్ భిక్ష అని మర్చిపోకండి.కేసీఆర్ నిర్మించిన సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ సెంటల్, ప్రగతి భవన్‌లో ఎలా ఉంటున్నారని ప్రశ్నించారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌ది. పేదల ఆకలి తీర్చాలని అన్నపూర్ణ కేంద్రాలను ప్రారంభిస్తే.. ఇందిరా క్యాంటీన్లుగా మార్చారు. కేసీఆర్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పేరుతో పంచుతుంది. మీరు ఇప్పుడు ఎక్కిన గద్దెలు, పదవులు కేసీఆర్ భిక్ష అని మర్చిపోకండని హితవు పలికారు.కేసీఆర్ ప్రాణత్యాగానికి పాల్పడితే తెలంగాణ వచ్చింది.మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకే కావాలి అంటూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో అనేక అభివృద్ధి పనులు చేసుకున్నాం. కేసీఆర్ మళ్లీ రావాలి.. అని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు కేసీఆర్ ఒక చరిత్ర . మాయ మాటలు, మోసం హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, కాంగ్రెస్ అన్నింటా విఫలమైందని మండిపడ్డారు.




# అక్రమ నిర్మాణాల నేలమట్టం

**హైదరాబాద్ :** ఎన్నిసార్లు చెప్పినా వినరు.. మాకెవరు అడ్డురాగలరు అన్నట్లుగా కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను, నీటి వనరుల ఆక్రమణకు ప్రయత్నిస్తుంటారు. అధికారుల అండదండలు ఉన్నాయన్న ధీమాతో.. చట్టాలను ఏమాత్రం లెక్కచేయకుండా అక్రమ కట్టడాలను నిర్మిస్తుంటారు. ఇటువంటి వాటిని అధికారులు ఉపేక్షించరు. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై ఉక్కుపాదం మోపుతూ.. తాజాగా రెవెన్యూ, హెచ్‌ఎండీఏ అధికారులు భారీగా కూల్చివేతలు చేపట్టారు. తెలంగాణలో ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పదేవారిపై రెవెన్యూ అధికారులు తమ దూకుడును పెంచారు. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన కూల్చివేతలు ఈ తీవ్రతను తెలియజేస్తున్నాయి. కాప్రా తహసీల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో పలు సర్వే నెంబర్లలోని అక్రమ కట్టడాలను పోలీస్ పహారా మధ్య నేలమట్టం చేశారు.సర్వే నెం. 376, 377, 293, 202, 203/1, 710, 421, 812 వంటి కీలకమైన ప్రభుత్వ భూముల్లోని అక్రమ నిర్మాణాలను జేసీబీల సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేష్ మాట్లాడుతూ.. జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని సర్కారు భూముల్లో ఎలాంటి కొత్త నిర్మాణాలు చేపట్టరాదని.. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రమేష్, సత్యనారాయణ, జవహర్ నగర్ ఎస్సైలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.కూకట్‌పల్లి నల్ల చెరువులో ఉద్రిక్తతమరోవైపు.. కూకట్‌పల్లిలోని నల్ల చెరువు పరిరక్షణలో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న గుడిసెలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఈ కూల్చివేత సందర్భంగా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ గుడిసెలను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కూలుస్తున్నారంటూ స్థానికులు హైడ్రా అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. తాము దళితులమని.. గత 50 ఏళ్లుగా ఇదే కాలనీలో నివాసం ఉంటున్నామని.. ఇది తాత ముత్తాతల నుంచి వస్తున్న ప్రభుత్వ భూమి అని.. ఇది ప్రభుత్వా నికి సంబంధించి కాదనీ స్థానికులు ఆందోళనకు దిగారు.తమ భూములను లాక్కుంటే ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది నల్ల చెరువులో కూల్చివేతల భయంతో బుచ్చమ్మ అనే మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తూ.. హైడ్రా సిబ్బందిని నిలదీశారు. అయితే.. స్థానికుల ఆందోళన ఉన్నప్పటికీ.. భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా అధికారులు కూల్చివేత కొనసాగించి.. గుడిసెలను తొలగించారు.



# డాక్టర్‌ను ట్రాప్ చేసిన సైబర్ కేటుగాళ్లు రూ.14 కోట్లు స్వాహా

**హైదరాబాద్, నవంబర్ 29:** సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. సైబర్ మోసాలను అడ్డుకునేందుకు పోలీసులు ఎన్నో రకాలు చర్యలు తీసుకున్నప్పటికీ సైబర్ నేరగాళ్లు తమ పని తాము చేసుకుపో తూనే ఉన్నారు. ప్రజలను మోసం చేస్తూ భారీగా డబ్బులను కొట్టేస్తున్నారు. తమ మాయ మాటలతో ప్రజల బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను ఈజీగా సొంతం చేసుకుంటున్నారు. యాప్‌లను, కొత్త లింక్‌లను ఓపెన్ చేయొద్దని, ఓటీపీలు చెప్పవద్దని పోలీసులు పదే పదే చెబుతున్నారు. అయినా కూడా సైబర్ నేరగాళ్లు రోజుకో రకం మోసాలకు తెరతీస్తున్నారు. తాజాగా తెలంగాణలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఓ డాక్టర్.. సైబర్ నేరగాళ్ల వలలో పడి పెద్ద మొత్తంలో నగదును పోగుట్టుకున్నాడు. వివరాల్లోకి వెళ్లితే.మొదట డాక్టర్ దానిని పట్టించుకోకపోవడంతో ట్యాక్స్ పే చేయాల్సిందే అంటూ అతడిపై సైబర్ నేరగాళ్లు తీవ్ర ఒత్తడి తీసుకొచ్చారు. ఇక డబ్బులు భారీగా వస్తాయంటే ఎవరు ఊరుకుంటారు చెప్పండి.అలాగే డాక్టర్ కూడా వచ్చే డబ్బు కోసం ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లకు దారాదత్తం చేశాడు. తాను ట్యాక్స్ పే చేసినప్పటికీ అవతలి నుంచి ఎలాంటి నగదు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించాడు. వెంటనే సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన సైబర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాక్టర్‌కు వచ్చిన మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరు పంపారు? అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఏది ఏమైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీ మొత్తంలో నగదును పోగుట్టుకోవద్దని ప్రజలకు సైబర్ పోలీసులు మరోసారి హెచ్చరించారు.



# తెలంగాణకు చరిత్ర కేసీఆర్

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29 :** తెలంగాణ చరిత్ర కేసీఆర్ అని, దానిని ఎవరు చెరపలేరని బీఆర్‌ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం బీఆర్‌ఎస్ పార్టీ ఆఫీస్‌లో శనివారం నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు కూడా కీలక పాత్ర పోషించారన్నారు. నాడు కేసార్ తెచ్చిన తెలంగాణ వల్లే నేడు ఎంతో మంది నాయకులు ప్రజా ప్రతినిధులుగా పదవులు అనుభవిస్తున్నారని అది కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. కేసీఆర్ లేని తెలంగాణ ఎవరూ చూడలేరన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బీసీలను మోసం చేసి రిజర్వేషన్లకి అడ్డుపడ్డారని దమ్ముంటే ఎంపీటీసీ ఎన్నికలకైనా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చూపెడతామని, అందుకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అంకుటిత దీక్ష వల్లే మనకు తెలంగాణ వచ్చిందన్నారు. ఎంతోమంది నాయకులు తెలంగాణ కోసం కష్టపడినా చివరికి సాధించలేకపోయారని, కానీ అది కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. కేసీఆర్ తెలంగాణ తీసుకురావడం వల్లే ఈరోజు ముఖ్యమంత్రి స్థానంలో రేవంత్ రెడ్డి ఉన్నారని, లేకుంటే ఇలాంటి పదవులు వచ్చేవా అని ఆయన ప్రశ్నించారు.మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వర్‌రావు, హరిప్రియ, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ఉద్యమం, తెలంగాణ సాధన గురించి ప్రస్తావించారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చూపెడతామని హామీ ఇచ్చారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో భద్రాచలం ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, పాల్వంచ నాయకులు మంతపురి రాజు గౌడ్, కొట్టి వెంకటేశ్వర్లు, కాంపెల్లి కనకేశ్, సింధు, తపస్వి, సంకుబాపన అనుదీప్, బత్తుల వీరయ్య, పొగరు రాజశేఖర్, నవతన్, మాజీ ఎంపీపీలు సోనా, బాధావత్ శాంతి, అరుణ పాల్గొన్నారు.



# దుష్ట చతుష్టయానికి లై డిటెక్టర్ పరీక్షలు చేస్తే నిజాలన్నీ బయటకు వస్తయ్

**హైదరాబాద్, నవంబర్ 29:** దుష్ట చతుష్టయానికి లై డిటెక్టర్ టెస్ట్ చేస్తే హిల్ట్ పాలసీలో నిజాలన్నీ బయటకు వస్తయ్ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హిల్ట్ పాలసీపై చర్చకు రావాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సవాల్ విసిరిన బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పూర్తి ఆధారాలతో శనివారం పలు ఫైల్స్‌తో మీడియా పాయింట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చర్చల కోసం ఏర్పాట్లు చేసి మంత్రి కోసం నిరీక్షించారు. ఈ సందర్భంగా కొంత సేపు హైడ్రామా చోటు చేసుకుంది. రూ.6.30లక్షల కోట్లు కొల్లగొట్టేందుకు రాత్రికి రాత్రే ప్రభుత్వం జీవోను తీసుకువచ్చిందని.. చెప్పినట్లుగానే రుజువు చేసేందుకు అసెంబ్లీలో ఫైల్స్‌కు తీసుకువచ్చానన్నారు. అయితే, చైర్లకు వేసిన మంత్రుల ప్లేర్లను అసెంబ్లీ సిబ్బంది తొలగించారు.దాంతో ఉత్తమ్, భట్టి ఎప్పుడు వస్తారో కనుక్కొని చెప్పాలని సిబ్బందికి చెప్పగా. తమకు సంబంధం లేదని చెప్పి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నాయకులకు అవగాహన లేదని చెప్పిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఛాలెంజ్ చేస్తే చర్చకు రాలేదని విమర్శించారు. భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కూడా ఎవరూ రాలేదన్నారు. సబ్ కమిటీ వేస్తే మినిట్స్, దాని విషయాలు బయటప ఎట్టారా? అంటూ ప్రశ్నించారు. దుష్ట చతుష్టయం (భట్టి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి) లై డిటెక్టర్ టెస్టులు చేస్తే అవే నిజాలు బయటకు వస్తాయన్నారు. దీనిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేస్తే ఎవరూ రాలేదన్నారు. గతంలో ఇండస్ట్రియల్ కోసం కేటాయించిన భూములను మాయం చేస్తున్నారని.. గతంలో ఎవరికి అలకేట్ చేశారో వాళ్లకే దారాదత్తం చెయ్యడం వెనక ఉద్దేశం ఏంటో ప్రభుత్వం చెప్పాలన్నారు.స్వార్థం కోసం లక్షల కోట్ల ప్రభుత్వ ధనం కొల్లగొడుతున్నారని.. కేంద్ర అధిష్టానానికి కమిషన్ ఇవ్వడం కోసమే ఈ స్కామ్‌కు తెరలేపారని.. దీనిపై బీజేపీ పోరాడుతుందన్నారు. నిజంగా ప్రభుత్వం ప్రజల మేలు కోరేదైతే రూ.6,30,000 కోట్ల ఆస్తిని కేవలం రూ.5వేల కోట్లకు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. రాత్రికి రాత్రే దొంగలా ఎందుకు జీవోను తీసుకువచ్చారని నిలదీశారు. సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంటే సిఫారసు ప్రకారం ఎందుకు ముందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రజలు ఆవాసాలు ఏర్పరచుకుంటే.. అక్కడ ఉన్న కెమికల్ వ్యర్థాల కారణంగా ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఒక రియల్టర్‌గా, మంత్రులు మోసగాళ్లలా వ్యవహరిస్తున్నారని.. ప్రజాస్వామ్యంలో చర్చకు తావివ్వకుండా ప్రజల ఆస్తి కొల్లగొట్టడం అప్రజాస్వామికమన్నారు. హిల్ట్‌పై ఛాలెంజ్ చేస్తే ఎందుకు చర్చకు ఒక్క వ్యక్తి రాలేదని.. అంటే తప్పు ఒప్పుకున్లేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుంభకోణాలపై ప్రశ్నించాలని రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను కోరారు.



# ఐబొమ్మలన్నీ అక్కడి నుంచి తీసుకున్నవే గుట్టు విప్పేసిన రవి

**హైదరాబాద్:** ఐబొమ్మ రవి రెండో విడత కస్టడీ ముగిసింది. ఈ క్రమంలో అతను పోలీసుల ముందు సంచలన విషయాలు వెల్లడించాడు. రవి మెయిల్ అకౌంట్స్ రిట్రైవ్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు.. ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్స్‌లో 21వేలకు పైగా సినిమాలను గుర్తించారు. పైరసీ వెబ్‌సైట్స్ నుంచి సినిమాలు రికార్డింగ్ చేసినట్టు గుర్తించారు. ఓటీటీలో వచ్చే సినిమాలను కూడా రికార్డింగ్ చేసినట్టు రవి అంగీకరించినట్లు తెలిసింది. రికార్డింగ్ చేసిన ఆడియోలు, వీడియోల క్వాలిటీ పెంచేందుకు.. కరేబియన్ దీవుల్లో ఔట్‌సోర్సింగ్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి రవి పోలీసులకు వివరించాడు. తాను నిర్వహించిన వెబ్‌సైట్లపై కూడా క్లారిటీ ఇచ్చాడు. ఐబొమ్మ పూర్తిపేరు ఇంటర్నెట్ బొమ్మగా వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని.. బొమ్మను ఇంటర్నెట్‌లో చూపిస్తున్నందుకే ఐబొమ్మ అని పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం పేరు పెట్టాలని భావించినట్లు తెలిపాడు. అయితే డొమైన్‌లో సాంకేతిక సమస్యతో %ా% అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలన్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవే అని రవి అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.



# నివారణ ఒక్కటే మార్గం

## వరల్డ్ ఎయిడ్స్ డే డిసెంబర్ 01



, నవంబర్ 30,ప్రజావినికిడి ,
హెచ్ఐవీకి వ్యతిరేకంగా పోరాటానికి, హెచ్ఐవీతో జీవిస్తున్నవారికి మద్దతు అందించేందుకు, ఎయిడ్స్‌తో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించేందుకు వరల్డ్ ఎయిడ్స్ డే ఒక సందర్భం. ఎయిడ్స్ వ్యాధి తొలి కేసు నమోదై మూడు దశాబ్దాలు దాటినా, ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో ఈ వ్యాధి మీద అనేక అపోహలు, సందేహాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

### 1. హెచ్ఐవీ అంటే ఏమిటి

హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ – ఇది రోగనిరోధక వ్యవస్థపై దాడి చేసే వైరస్. శరీరానికి అంటువ్యాధులు, రోగాలతో పోరాడే సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది.

### 2. హెచ్ఐవీ ఎలా సోకుతుంది

రక్షణ లేకుండా సెక్స్‌లో పాల్గొనడం, హెచ్ఐవీ ఉన్నవారికి వాడిన సూదులు, సిరంజిలను ఇతరులకు వాడడం, హెచ్ఐవీ సోకినవారి రక్తాన్ని మరొకరిని ఎక్కించడం ద్వారా హెచ్ఐవీ సోకుతుంది.

అలాగే, హెచ్ఐవీ ఉన్న తల్లుల నుంచి పిల్లలకు సోకుతుంది. బిడ్డ కడుపులో ఉన్నప్పుడు, కాన్పు సమయంలో లేదా తల్లిపాల ద్వారా బిడ్డకు సోకవచ్చు.

సుఖవ్యాధులు (సెక్సువల్లీ ట్రాన్స్‌మిటెడ్ డిసీజ్–ఉన్నవారికి హెచ్ఐవీ సోకే రిస్క్ ఎక్కువ.
చియా, అవిసె, గుమ్మడి గింజలు ఎలా తినాలి, ఎంత తినాలి ఎవరు ఈ విత్తనాలు తినకూడదు
ఏఐ వీడియోలు, నకిలీ వీడియోలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
పులికి మద్యం తాగించడం, పులి మనిషిని లాక్కెళ్లి తిరిగి తీసుకురావడం చూశారా.. ఇలాంటి ఏఐ వీడియోలను గుర్తించడానికి 8 సూత్రాలు
పాకిస్తాన్, బాలిక, మిస్సింగ్
వర్షంలో ఐస్‌క్రీమ్ కోసం వెళ్లి అదృశ్యమైన అమ్మాయి 17 సంవత్సరాల తర్వాత ఎలా దొరికింది
పంకజ్ మారు, మధ్యప్రదేశ్
కూతురి ఆత్మగౌరవం కోసం రైల్వేతో పోరాడి గెలిచిన తండ్రి కథ

### 3. ఎయిడ్స్ అంటే ఏంటి

అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సీ సిండ్రోం – ఇది హెచ్ఐవీ ఇంఫెక్షన్ చివరి దశ. ఈ దశలో రోగ నిరోధకశక్తి పూర్తిగా క్షీణిస్తుంది. శరీరానికి ప్రాణాంతక వ్యాధులతో పోరాడే సామర్థ్యం ఉండదు.
హెచ్ఐవీ సోకిన దగ్గర నుంచి ఎయిడ్స్ వ్యాధిగా మారడానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చని డబ్ల్యూహెచ్ఓ చెబుతోంది.

#### 4.హెచ్ఐవీ ఉన్నవారందరికీ ఎయిడ్స్ వస్తుందా

కాదు. హెచ్ఐవీ సోకితే, అది ఎయిడ్స్‌కు దారి తీస్తుందని చెప్పలేం. హెచ్ఐవీ ఉన్నవారికి తరచూ అంటువ్యాధులు, తీవ్ర స్థాయిలో ఇంఫెక్షన్లు సోకడం, లేక రక్తంలో తెల్ల రక్తకణాలు నిర్దిష్టమైన స్థాయికి మించి పడిపోతే ఎయిడ్స్ సోకినట్టు వైద్యులు నిర్ధరిస్తారు.

### 5. హెచ్ఐవీ సోకిందని ఎలా తెలుస్తుంది

దీనికి రక్తపరీక్ష ఒక్కటే మార్గం. హెచ్ఐవీని ఎంత తొందరగా గుర్తిస్తే అంత తొందరగా వైరస్ లక్షణాలను తగ్గించే చికిత్స ప్రారంభించవచ్చు.

### 6. హెచ్ఐవీ లక్షణాలు ఏమిటి

వైరస్ సోకిన తరువాత వివిధ దశలలో వివిధ లక్షణాలు కనిపిస్తాయి. అయితే, తొలి దశలలో వైరస్ లక్షణాలు బయటపడకపోవచ్చు. చాలామందికి వైరస్ సోకినట్టు ఆలస్యంగా తెలుస్తుంది. అందుకే హెచ్ఐవీని తొందరగా గుర్తించడం అవసరమని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిస్తోంది.

వైరస్ సోకిన తరువాత కొంతమందిలో జ్వరం, తలనొప్పి, శరీరంపై దద్దుర్లు, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపించవచ్చు.
ఈ వైరస్ క్రమంగా రోగ నిరోధక శక్తిని తగ్గిస్తుంది కాబట్టి, గొంతులో గగ్గలు దిగడం, బరువు తగ్గడం, జ్వరం, విరేచనాలు, దగ్గు లాంటి లక్షణాలు కనిపించవచ్చు.
హెచ్ఐవీని త్వరగా గుర్తించి చికిత్స అందించకపోతే, క్షయ రోగం (టీబీ), క్రిప్టోకోకల్ మెనింజైటిస్, తీవ్ర బ్యాక్టీరియా ఇంఫెక్షన్లు, కొన్ని రకాల క్యాన్సర్లు సోకవచ్చు.

### 7. హెచ్ఐవీకి చికిత్స ఉందా

దీనికి చికిత్స లేదు. నివారణ ఒక్కటే మార్గం. కానీ, వైరస్‌ను అదుపుచేస్తూ, దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించేందుకు మార్గాలు ఉన్నాయి.
యాంటీరెట్రోవైరల్ థెరపీ ద్వారా వైరస్ లక్షణాలను తగ్గించవచ్చు. ఈ చికిత్సలో భాగంగా వైద్యులు యాంటీరెట్రోవైరల్ మందులు సూచిస్తారు.
ఈ చికిత్స హెచ్ఐవీని నిర్మూలించదు. లక్షణాలను తగ్గించి, రోగ నిరోధక శక్తి మెరుగుపడేందుకు సహాయపడుతుంది.
2016 నుంచి డబ్ల్యూహెచ్ఓ 'ట్రీట్ ఆల్' విధానాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా, హెచ్ఐవీ సోకిన వారందరికీ దాని దశలు, తెల్ల రక్త కణాల సంఖ్యతో సంబంధం లేకుండా చికిత్స అందించాలని సిఫార్సు చేసింది.
పిల్లలు, యుక్తవయస్కులు, పెద్దలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు సహా హెచ్ఐవీ సోకిన వారందరికీ జీవితం కాలం అందించాలని సూచించింది.
2022 జూన్ నాటికి 189 దేశాలు ఈ విధానాన్ని ఆమోదించాయి. అంటే, ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవీతో జీవిస్తున్న వారిలో 99 శాతానికి చికిత్స అందుతుంది.

### 8. హెచ్ఐవీలో దశలు

ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్ఐవీలో క్లినికల్ దశలను నాలుగు భాగాలుగా విభజించింది. అలాగే, పిల్లలు అంటే 15 ఏళ్ల వయసులోపు వారు, పెద్దలు అంటే 15 ఏళ్లు పైబడినవారిని రెండు విభాగాలుగా గుర్తిస్తూ నాలుగు దశలలలో ఉండే లక్షణాలను వివరించింది.
స్టేజ్ 1, స్టేజ్ 2లలో పిల్లల్లో, పెద్దల్లో కూడా లక్షణాలు కనిపించకపోవచ్చు. కొంతమందికి బరువు తగ్గడం, శ్వాసకోశ సంబంధ వ్యాధులు, కొన్ని రకాల వైరల్ ఇంఫెక్షన్లు, నోటిలో పుండ్లు, చర్మ వ్యాధులు మొదలైన లక్షణాలు కనిపించవచ్చు.
స్టేజ్ 3, స్టేజ్ 4లలో , పిల్లల్లో పోషకాహార లోపం, చికిత్సకు స్పందించకపోవడం, తరచూ విరేచనాలు, జ్వరం, నోటి వ్యాధులు, టీబీ, న్యుమోనియా, స్టమక్ అల్సర్లు, రక్తహీనత, దీర్ఘకాలిక హెచ్ఐవీ సంబంధిత ఊపిరితిత్తుల వ్యాధులు, నాడీ వ్యవస్థ దెబ్బ తినడం మొదలైన లక్షణాలు కనిపించవచ్చు.
పెద్దల్లో పై లక్షణాలతో పాటు బాగా బరువు తగ్గడం, మెనింజైటిస్, హెచ్ఐవీ సంబంధిత నెఫ్రోపతీ లేదా కార్డియోమయోపతి మొదలైన లక్షణాలు కనిపించవచ్చు.
స్టేజ్ 3 లేదా స్టేజ్ 4.. ఇవి వైరస్ బాగా ముదిరిన దశలు. హెచ్ఐవీ ఎయిడ్స్‌గా మారే దశలు. డాక్టర్లు క్లినికల్‌గా పరీక్షలు జరిపి హెచ్ఐవీ ఏ స్టేజ్‌లో ఉందో నిర్ధరిస్తారు. కాబట్టి పరీక్ష చేయించుకోవడం చాలా ముఖ్యం.

### 9. హెచ్ఐవీ నివారణ

హెచ్ఐవీ బారిన పడకుండా తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తలను డబ్ల్యూహెచ్ఓ సూచించింది.
కండోమ్ వాడకం
సుఖ వ్యాధులు రాకుండా చూసుకోవడం, హెచ్ఐవీ పరీక్షలు, కౌన్సిలింగ్
పురుషులు సున్తీ చేయించుకోవడం
యాంటీరెట్రోవైరల్ మందులు వాడడం
తల్లి నుంచి పిల్లలకు హెచ్ఐవీ సోకకుండా చికిత్స తీసుకోవడం

మన దేశంలో హెచ్ఐవీ నివారణకు ఎన్ఏసీఓ వివిధ పద్ధతులు అవలంబిస్తోంది. రిస్క్ ఎక్కువగా ఉన్న వర్గాలకు తరచూ పరీక్షలు జరపడం, జైలు వంటి మూసి ఉన్న గదుల్లో ఉండేవారికి పరీక్షలు జరపడం, సుఖవ్యాధుల పట్ల, ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగించడం, సురక్షిత రక్తమార్పిడి పద్ధతులు అవలంబించేలా ప్రోత్సహించడం మొదలైనవి .
సెక్స్ వర్కర్లు, గే, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు, వలస కూలీలు, ట్రక్ డ్రైవర్లు మొదలైనవారికి హెచ్ఐవీ సోకే ప్రమాదం ఎక్కువ ఉందని ఎన్ఏసీఓ చెబుతోంది.

### 10. హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అపోహలు

హెచ్ఐవీపై ఇప్పటికీ ఇంకా ఎన్నో అపోహలు, అనుమానాలు ఉన్నాయి. శరీర ద్రవాలు అంటే రక్తం, వీర్యం, యోని ద్రవాలు, తల్లి పాలు ద్వారా తప్ప ఇతరత్రా హెచ్ఐవీ సోకదని ఇప్పటికే నిర్ధరణ అయింది.
తాకినా, ముద్దు పెట్టుకున్నా, కౌగలించుకున్నా, ఒకరి వస్తువులు ఒకరు వాడుకున్నా హెచ్ఐవీ సోకదు.
సంప్రదాయ వైద్యం ఎయిడ్స్‌ను తగ్గించదు.
దోమలు, ఇతర కీటకాల ద్వారా హెచ్ఐవీ వ్యాపించదు.
ఓరల్ సెక్స్ ద్వారా హెచ్ఐవీ వ్యాపించే ప్రమాదం ఉంది. కానీ, తక్కువ.
శృగారంలో కండోమ్ తప్పక వాడాలి. అయితే, కండోమ్ చిరిగినా, జారినా, లీక్ అయినా హెచ్ఐవీ సంక్రమించే ప్రమాదం ఉంది. కాబట్టి హెచ్ఐవీ పరీక్ష చేయించుకుని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
హెచ్ఐవీ కేసుల్లో రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్
రాష్ట్రాల వారీగా 2021 గణాంకాలు పరిశీలిస్తే, హెచ్ఐవీ బారిన పడ్డవారి సంఖ్య మహారాష్ట్రలో అత్యధికంగా ఉండగా, ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో 2010 నుంచి హెచ్ఐవీ కేసుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తున్నప్పటికీ, మిగతా రాష్ట్రాలతో పోలిస్తే 2021 నాటికి ఈ సంఖ్య అధికంగా ఉంది.
కాలంతో పాటు హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కలిగించే కార్యక్రమాల వ్యూహం పద్ధతులు మారలేదని, దీనివల్ల ఫలితాలు కనిపించట్లేదని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీతో పనిచేసిన ఒక అధికారి అన్నారు.
"పరిస్థితులు చాలా మారిపోయాయి. కొత్త కాలానికి కొత్త వ్యూహాలు అవసరం. దానికి తగ్గ పరిశోధన, పర్యవేక్షణ లేదు. ప్రజల అలవాట్లు, ప్రవర్తన, ఆలోచనా ధోరణి మారింది. అందుకు అనుగుణంగా వ్యూహాలను పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. సుమారు 1999–2000 నుంచి దాదాపు 2009–2010 వరకు అనుసరించిన పద్ధతులు, వ్యూహాలనే ఇప్పుడూ పాటిస్తున్నారు. కరోనా తరువాత పరిస్థితులు ఇంకా మారిపోయాయి. నేటి కాలానికి తగ్గ వ్యూహాలను పెంపొందించాల్సిన అవసరం ఉంది. హెచ్ఐవీ నివారణలో నాలుగు అంశాలు చాలా ముఖ్యమైనవి.. బాధితులకు అవగాహన కలిగించడం, కండోమ్స్ ప్రమోట్ చేయడం, %ూణ%కి చికిత్స, హెచ్ఐవీ బాధితులకు సంక్షేమ పథకాలు. ఇందులో మొదటిది, ముఖ్యమైనది.. హెచ్ఐవీపై అవగాహన, ఆలోచనా ధోరణి మార్చడం. దీనికి ఇవ్వాల్సినంత ప్రాముఖ్యం ఇవ్వట్లేదు. మిగతావన్నీ చేస్తున్నారు. ఏఆర్‌టీ మందులు లభ్యమవుతున్నాయి. హెచ్ఐవీ సోకినవారు ఆరోగ్యంగా దీర్ఘకాలం జీవిస్తున్నారు. కానీ, సేఫ్ సెక్స్, హెచ్ఐవీ సంక్రమణపై అవగాహనా లోపం స్పష్టంగా కనిపిస్తోంది. కమ్యూనికేషన్ వ్యూహాలు, కమ్యూనిటీ భాగస్వామ్యం మొదలైన వాటిపై శ్రద్ధ పెట్టాలి" అని ఆయన అన్నారు.
క్యాన్సర్‌కు చికిత్స చేస్తే ఎయిడ్స్ పూర్తిగా తగ్గిపోయింది.. ప్రపంచంలోనే హెచ్ఐవీ నుంచి విముక్తి పొందిన నాలుగో రోగి
వరల్డ్ ఎయిడ్స్ డే: "వివాహానికి జాతకాలు చూడటం కన్నా.. రక్త పరీక్షలు చేయడం అవసరం"

### %హెచ్ఐవీ - మానసిక ఆరోగ్యం

హెచ్ఐవీ బాధితులకు మానసిక ఆరోగ్యంపై కౌన్సిలింగ్ ఇవ్వడం చాలా ముఖ్యమని, వారిపై చాలా భయాలు, ఆందోళన, ట్రామా ఉంటుందని మెంటల్ హెల్త్ నిపుణురాలు డాక్టర్ విజయ భవాని అంటున్నారు. భవాని మాగ్నా కార్టా ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు.
అయితే, ప్రస్తుతం ఎయిడ్స్ కౌన్సిలింగ్ అంటే ఏం చేయాలి, ఏం చేయకూడదు అన్న విషయాలను చెప్పి పంపించేస్తున్నారని, మానసిక ఆరోగ్యం గురించి కౌన్సిలింగ్ ఇవ్వట్లేదని ఆమె అన్నారు.
"హెచ్ఐవీ కౌన్సిలింగ్ అంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న సలహాలు ఇస్తున్నారు. కానీ, వారి మానసిక ఆరోగ్యానికి అందాల్సిన సపోర్ట్ అందట్లేదు. ఒక వ్యక్తికి హెచ్ఐవీ పాజిటివ్ అని తెలిసిన తరువాత, జీవితం మొత్తం మారిపోతుంది. చాలా ట్రామా ఉంటుంది. వారికి మానసికమైన మద్దతు అవసరం. ప్రతీ క్షణం వాళ్లు రకరకాల భయాలు ఎదుర్కొంటారు. ట్రామాలోకి జారిపోతారు. హెచ్ఐవీ గురించి సలహాలు ఇవ్వడం వేరు. మెంటల్ కౌన్సిలింగ్ వేరు. ఈ రకమైన సపోర్ట్ ఇప్పుడు బాగా తగ్గిపోయింది. అలాగే, మానసిక ఆరోగ్యం దెబ్బతిన్న హెచ్ఐవీ



పేషెంట్లకు ఎక్కడకు వెళ్లాలి, ఎవరిని ఆశ్రయించాలన్నది తెలియట్లేదు.
ఎయిడ్స్‌పై అవగాహన కోసం ఇంతకుముందు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రాం ఉండేది. తరువాత దానిని నేషనల్ హెల్త్ మిషన్‌లో కలిపేశారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రాంను నాలుగు దశలలో నిర్వహించారు. ఇందులో హెచ్ఐవీ బాధితులకు మానసిక ఆరోగ్యంపై కౌన్సిలింగ్ ఇవ్వడం ఒక ప్రధాన భాగంగా ఉండేది. దాన్ని 'సైకో సోషల్ సపోర్ట్' అంటారు. దీనిపై విరివిగా ప్రచారం కూడా జరిగింది. హెచ్ఐవీ పరీక్షకు ముందు, తరువాత మెంటల్ హెల్త్‌పై కౌన్సిలింగ్ ఇచ్చేవారు. దీని కోసం సపోర్ట్ గ్రూపులను ఏర్పాటుచేశారు. ఇంత భారీగా కార్యక్రమాలు నిర్వహించి, ఫలితాలు చేతికి అందబోతున్న సమయంలో ఈ ప్రోగ్రాంలను నిలిపివేశారు. హెచ్ఐవీ కేసులు తగ్గుముఖం పట్టాయని చెబుతూ, ఎయిడ్స్ కోసం ప్రత్యేక కార్యక్రమం కాకుండా దానిని మొత్తం ఆరోగ్య విభాగంలో కలిపేశారు" అని భవాని వివరించారు.
కాగా, హెచ్ఐవీ పట్ల సమాజంలో వివక్ష, భయాలు ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నాయని ఆమె అంటున్నారు.
"1990లలో ఎలాంటి వివక్ష, భయాలు ఉన్నాయో ఇప్పటికీ అలాంటివే సమాజంలో ఉన్నాయి. సామాన్య ప్రజలతో మాట్లాడినప్పుడు ఇవన్నీ బయటికొస్తున్నాయి. గతంలో హెచ్ఐవీ గురించి ప్రచారాలు, దాని గురించి బహిరంగంగా మాట్లాడడం, చర్చించడం మొదలైనవాటిని యుద్ధప్రాతిపదికన చేపట్టారు. ఇప్పుడలా జరగట్లేదు. చాలామంది హెచ్ఐవీ గురించి మాట్లాడడానికి ఇష్టపడట్లేదు. హెచ్ఐవీ సోకిన వ్యక్తి పక్కన కూర్చోవడానికి కూడా భయపడుతున్నారు. దీని మీద మాట్లాడట్లేదు కాబట్టి, సమాజంలో హెచ్ఐవీ వివక్ష స్వరూపం ఏ స్థాయిలో ఉంది, ఎంతమందికి ఎలాంటి భయాలు ఉన్నాయి అన్నది తెలియడంలేదు" అని ఆమె అన్నారు.
ఇదే కాకుండా, గణాంకాలు వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతున్నాయని చెప్పలేమని, హెచ్ఐవీ టెస్టింగ్ బాగా తగ్గిపోయిందని భవాని అంటున్నారు.
"గతంలో హెచ్ఐవీ పరీక్షలు ఎక్కువగా జరిగేవి. ఇప్పుడు అవి తప్పనిసరి కావు. గర్భం దాల్చిన మహిళలకు టెస్ట్ చేస్తున్నారు. కానీ, పురుషులకు చేయట్లేదు. కాబట్టి పురుషుల్లో ఎంతమందికి హెచ్ఐవీ ఉందో, ఎంతమందికి సంక్రమిస్తోందో చెప్పే కొలమానాలు లేవు. హెచ్ఐవీ మొదటి దశలలో చాలామందికి లక్షణాలు కనిపించవు. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలకు, రక్తదానం చేసినప్పుడు, లేదా సర్జరీ చేసినప్పుడు తప్ప హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించట్లేదు. కాబట్టి గణాంకాలు నిర్దిష్టంగా వాస్తవ పరిస్థితిని తెలియజేస్తున్నాయని చెప్పలేం. డాటాలో కనిపిస్తున్న సంఖ్య కన్నా వాస్తవంలో హెచ్ఐవీ కేసులు ఇంకా చాలా ఎక్కువగా ఉండవచ్చు" అని విజయ భవాని అన్నారు.

భారతదేశంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ గణాంకాలు
ఎన్ఐసీఓ అంచనాల ప్రకారం, 2021లో దేశవ్యాప్తంగా 24,01,284 హెచ్ఐవీ బాధితులు (%ూాఎ×ఎ%) ఉన్నారు. గరిష్టంగా ఆంధ్రప్రదేశ్‌లో 3,21,028 హెచ్ఐవీ కేసులు ఉండగా, తెలంగాణలో 1,55,991 కేసులు ఉన్నాయి.
2021 అంచనాల ప్రకారం, భారత్‌లో ఎయిడ్స్ కారణంగా చనిపోయినవారి సంఖ్య 41,968. ఎయిడ్స్ రిలేటెడ్ డెత్ (ఏఆర్‌డీ) రేటు 2010 నుంచి 2021కి 76.5 శాతం క్షీణించినట్టు గణాంకాలు చెబుతున్నాయి. దాదాపు అన్ని రాష్ట్రాలలో ఏఆర్‌డీ తగ్గినప్పటికీ, చండీఘర్, తెలంగాణ, వెస్ట్ బెంగాల్‌లలో అత్యధికంగా తగ్గింది. కానీ, పుదుచ్చేరి, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, త్రిపురలలో ఏఆర్‌డీ పెరిగింది.
2021లో ప్రపంచవ్యాప్తంగా 3.8 కోట్లకు పైగా హెచ్ఐవీ బాధితులు ఉండగా, ఎయిడ్స్ కారణంగా 6,50,000 మంది చనిపోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు చెబుతున్నాయి.
ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ 3.8 కోట్లకు పైగా హెచ్ఐవీ బాధితులు ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది.
భారతదేశంలో గత పదేళ్లల్లో రక్షణ లేకుండా లైంగిక సంపర్కం (అన్‌ప్రొటెక్టెడ్ సెక్స్) వలన 17 లక్షల మందికి పైగా ప్రజలకు హెచ్ఐవీ సోకినట్టు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ – ఎన్ఏసీఓ) తెలిపింది.
ఎన్ఏసీఓ డాటా ప్రకారం, అన్‌ప్రొటెక్టెడ్ సెక్స్ కారణంగా 2011–2021 మధ్య మొత్తం 17,08,777 మందికి హెచ్ఐవీ సోకగా, ఇందులో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది.
2011–2021 మధ్య అన్‌ప్రొటెక్టెడ్ సెక్స్ వలన ఏపీలో 3,18,814 హెచ్ఐవీ కేసులు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్ (2,84,577), కర్ణాటక (2,12,982), తమిళనాడు (1,16,536) తరువాతి స్థానాల్లో ఉన్నాయి. అయితే, 2010 నుంచి 2021కి దేశంలో ఎయిడ్స్/హెచ్ఐవీ కేసులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని ఎన్ఐసీఓ వెల్లడించింది.



# రాంచీలో కోహ్లీ విశ్వరూపం సచిన్ ‘ఆల్‌టైమ్ రికార్డు’ బద్దలైపోయిందిగా






ప్రపంచంలోని మేటి బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త అధ్యాయం లిఖించాడు. రాంచీ వన్డేలో సూపర్ శతకంతో రెచ్చిపోయిన విరాట్ సచిన్ టెండూల్కర్‌పేరిట ఉన్న ‘ఆల్‌టైమ్ రికార్డు’ను బ్రేక్ చేశాడు. ఇదివరకూ వన్డేల్లో మాస్టర్ బ్లాస్టర్ సెంచరీలను దాటేసిన కింగ్ కోహ్లీ.. ఈసారి ఒక ఫార్మాట్‌లో అత్యధిక శతకాలతో సచిన్ రికార్డును బద్ధలుకొట్టాడు.సుదీర్ఘ ఫార్మాట్‌లో సచిన్ 51 శతకాలతో ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. అయితే.. కోహ్లీ వన్డేల్లో 52వ సారి మూడంకెల స్కోర్ అందుకొని అంతర్జాతీయ క్రికెట్ ఒక ఫార్మాట్లో అత్యధిక సెంచరీతో చరిత్ర సృష్టించాడు. ప్రస్తుతం విరాట్ అన్ని ఫార్మాట్లలో కలిపి 83 సెంచరీలు సాధించాడు. మొత్తంగా అంతర్జాతీయ క్రికెట్‌లో 7 వేల శతకం కోహ్లీ సాధించడం విశేషం. సచిన్ 100 శతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. క్రికెట్ గాడ్ అయిన సచిన్ టెస్టుల్లో 51, వన్డేల్లో 49 సార్లు మూడంకెల్ స్కోర్ నమోదు చేశాడు.వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన కోహ్లీ వన్డేల్లో పరుగుల వరద పారిస్తున్నాడు. రాంచీలో దక్షిణాఫ్రికా బౌలర్లపై ఊచకోతకు దిగిన అతడు వింటేజ్ కోహ్లీని తలపించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో రెండు డకౌట్ల తర్వాత ఆఖరి వన్డేలో అజేయ అర్ధ శతకం బాదిన విరాట్.. ఇప్పుడు స్వదేశంలో సొంత ప్రేక్షకుల సమక్షంలో శతకంతో కదంతొక్కాడు.జాన్సెన్ ఓవర్లో సిక్సర్‌తో వన్డేల్లో 75వ హాఫ్ సెంచరీ సాధించిన విరాట్.. 64 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ద్వైపాక్షిక వన్డే సిరీస్)లో10 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. రాంచీ వన్డేకు ముందు అతడి ఖాతాలో 9,936 రన్స్ ఉన్నాయి. సూపర్ సెంచరీ కొట్టిన కోహ్లీ 135 వద్ద ఔటైయ్యాడు. దాంతో.. ద్వైపాక్షిక సిరీస్‌లో 10,071 రన్స్ సాధించాడు. ఈ జాబితాలో మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 7,669 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు.

# ఐపీఎల్‌కు రస్సెల్ రిటైర్‌మెంట్




ఐపీఎల్ 2026కి ముందు మరో ఊహించని పరిణామం ఎదురైంది. కేకేఆర్ డేంజరెస్ ప్లేయర్ ఆండ్రీ రస్సెల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వేలానికి ముందు ఐపీఎల్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. ఇటీవల రిటెన్షన్ ప్రక్రియలో భాగంగా రస్సెల్‌ను కేకేఆర్ వదిలేసింది. ఈ క్రమంలో అతడి ఈ నిర్ణయం తీవ్ర చర్చనీయాంశం అయింది. కాగా వచ్చే సీజన్ నుంచి రస్సెల్) పవర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.మాట తప్పింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు రస్సెల్ ఎన్నో ఏళ్ళుగా కీలక ఆటగాడిగా ఉన్నాడు. కానీ ఈ ఆల్‌రౌండర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. గత సీజన్‌కు ముందు జరిగిన మెగా వేలంలో రస్సెల్‌ను కోల్‌కతా రూ.12 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పుడు అతడిని జట్టులో కొనసాగించకుండా వేలానికి వదిలేసింది. భారీ సిక్సర్లు కొట్టడంలో దిట్ట అయిన ఈ వెస్టిండీస్ ఆల్‌రౌండర్ 2014లో కేకేఆర్‌లో చేరాడు. చాలా మ్యాచ్‌ల్లో ధనాధన్ ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. 2014, 2024లో కోల్‌కతా ఛాంపియన్‌గా నిలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. అయితే, గతంలో రస్సెల్‌కు కేకేఆర్ ఓ హామీ ఇచ్చింది. ఈ ఆల్‌రౌండర్ టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికేంత వరకు తమ ఫ్రాంచైజీలో భాగంగా ఉంటాడని 2020లో కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ పేర్కొన్నాడు. ఇప్పుడు అతడిని రిటైన్ చేసుకోకపోవడంతో గతంలో ఇచ్చిన హామీని ఫ్యాన్స్ తాజాగా గుర్తు చేసుకుంటున్నారు. కోల్‌కతా మేనేజ్‌మెంట్ ఇచ్చిన మాటను తప్పిందని సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు

# కావ్యపాప ప్లేయర్ పెను విధ్వంసం




సయ్యద్ ముష్తాక్ అలీ 2025 ట్రోఫీలో, పంజాబ్ కెప్టెన్ అభిషేక్ శర్మ టీ20 క్రికెట్ ప్రపంచంలో తుఫాన్ సృష్టించాడు. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారాడు. బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో, అభిషేక్ అద్భుతమైన హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా చరిత్ర సృష్టించాడు. విశేషమేమిటంటే, అతను ఒక్క పరుగు కూడా చేయకుండా కేవలం ఫోర్లు, సిక్సర్లు కొట్టడం ద్వారా 50 పరుగులు సాధించాడు. దీంతో, అతను తన గురువు యువరాజ్ సింగ్ రికార్డును సమం చేశాడు.అభిషేక్ శర్మ అద్భుతమైన అర్ధ శతకం.పంజాబ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 12 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేశాడు. ఇది టీ20 క్రికెట్ చరిత్రలో ఉమ్మడిగా మూడవ వేగవంతమైన అర్ధ సెంచరీగా నిలిచింది. 2007లో 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా తన గురువు యువరాజ్ సింగ్ రికార్డును సమం చేశాడు. అర్ధ సెంచరీకి చేరుకునే మార్గంలో అతను 5 ఫోర్లు, 5 సిక్సర్లు కూడా కొట్టాడు. అంటే అతను బౌండరీల ద్వారా మాత్రమే 50 పరుగులు చేశాడు. హాఫ్ సెంచరీ తర్వాత తుఫాన్ ఇన్నింగ్స్‌తో రెచ్చిపోయిన అభిషేక్ శర్మ సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 52 బంతుల్లో 8 ఫోర్లు, 16 సిక్స్‌లతో 148 పరుగులు చేశాడు. దీంతో పంజాబ్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 310 పరుగులు చేసింది.2025 సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కెప్టెన్ అభిషేక్ శర్మ చేసిన విధ్వంసక ఇన్నింగ్స్ ఇప్పుడు అతన్ని వైభవ్ శర్మతో కలిపి ఓ రికార్డులో చేర్చింది. అభిషేక్ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. 7 ఫోర్లు, 11 అద్భుతమైన సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ 321.88గా నిలిచింది.గంభీర్, అగార్కర్‌ల మూర?త్వానికి నలుగురు బలి.ఇది అభిషేక్ 35 బంతుల్లో లేదా అంతకంటే తక్కువ సమయంలో చేసిన రెండవ టీ20 సెంచరీగా నిలిచింది. గత సంవత్సరం , ఇదే టోర్నమెంట్‌లో , అతను 28 బంతుల్లో సెంచరీ చేశాడు. ఇప్పుడు, వైభవ్ సూర్యవంశీతో పాటు, ఇంత వేగంగా రెండు టీ20 సెంచరీలు సాధించిన ప్రపంచంలో రెండవ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అభిషేక్ శర్మ ఈ ఇన్నింగ్స్‌లో మొత్తం 148 పరుగులు చేశాడు. దీనికి అతను 52 బంతులు ఎదుర్కొని 8 ఫోర్లు, 16 సిక్సర్లు బాదాడు.దోహాలో యునైటెడ్ రబ్ ఎమిరేట్స్‌తో జరిగిన 2025 ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో తన మొదటి మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 32 బంతుల్లో సెంచరీ సాధించాడు. అతను 42 బంతుల్లో మొత్తం 144 పరుగులు చేశాడు. గతంలో, అతను ఐపీఎల్ 2025లో గుజరాత్ జట్టుతో ఆడుతూ 35 బంతుల్లో సెంచరీ చేశాడు.2007లో యువరాజ్ సింగ్ 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. టీ20 ప్రపంచ కప్ సందర్భంగా ఇంగ్లాండ్‌పై ఈ ఘనత సాధించాడు. అలాగే, స్టువర్ట్ బ్రాడ్‌పై ఆరు బంతుల్లోనే ఆరు సిక్సర్లు బాదాడు. ఈ గురు-శిష్యుల కలయిక సినిమా కథ కంటే తక్కువేం కాదు. యువరాజ్ ఒకప్పుడు భారత బ్యాట్స్‌మెన్స్ ఎంత నిర్భయంగా ఉండగలరో ప్రపంచానికి చూపించాడు. ఇప్పుడు అభిషేక్ ఆ దూకుడును తదుపరి తరానికి ముందుకు తీసుకెళ్తున్నాడు.పంజాబ్ దూకుడు.ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ పంజాబ్‌కు బలమైన ఆరంభాన్ని ఇచ్చాడు. అతని విధ్వంసక ఇన్నింగ్స్ పవర్‌ప్లేలో పంజాబ్ వికెట్ కోల్పోకుండా 93 పరుగులు చేయడంలో సహాయపడింది. దక్షిణాఫ్రికాతో టీమిండియా త్వరలో టీ20 గమనించాలి. కాబట్టి, అభిషేక్ ఫామ్ భారత జట్టుకు శుభసూచకం.

# ఊర్లో ఉంటూ కాలు మీద కాలేసుకొని బతకొచ్చు




చాలా మందికిక ఉన్న ఊర్లోనే ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ దర్జాగా బతకాలని ఉంటుంది. కానీ, సరైన పెట్టుబడి లేకనో, ఏ వ్యాపారం చేయాలనే అవగాహన లేకనో ఆగిపోతుంటారు. అయితే పల్లెటూర్లలో ఉంటే పరిస్థితులకు తగ్గట్లు చేసే వ్యాపారాలు సక్సెస్ అవుతాయి. ఊర్లో 90 శాతం మంది ఆధారపడేది వ్యవసాయంపైనే, దానికి అనుబంధమైన వ్యాపారం మొదలుపెడితే తిరుగు ఉండదు. ఇప్పుడు అలాంటి వ్యాపారం గురించే తెలుసుకుందాం.ఎరువులు, ఫెర్టిలైజర్ షాప్‌ను రైతులు ఎక్కువగా ఉండే ప్రాంతంలో పెడితే మంచిగా సక్సెస్ అవ్వొచ్చు. పంటలకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, పురుగు మందులను సరసమైన ధరలకు విక్రయిస్తూ వ్యాపారం చేయొచ్చు. పైగా ఇది ఒక రకంగా రైతులకు, వ్యవసాయ రంగానికి సేవగా కూడా భావించాలి. ఎందుకంటే.. కాలానికి తగ్గట్లు ఏ మందు కొడితే పంటకు మంచిదో, ఏ రోగం వస్తే ఎలాంటి పురుగు మందులు పిచకారి చేయాలనేది రైతులకు వివరిస్తూ ఒక రకంగా వారికి గైడ్‌గా కూడా వ్యవహరించవచ్చు. వారికి మంచి చేస్తూనే వ్యాపారం కూడా వృద్ధి చేసుకోవచ్చు.సమాజంలో గౌరవం.ఊర్లలో ఎరువుల షాపు నిర్వహించే వారికి సమాజంలో మంచి గౌరవ మర్యాదలు లభిస్తాయి. ఎందుకంటే వారు నిత్యం రైతులతో మాట్లాడుతూ ఉంటారు. వారిచ్చిన ఎరువులు, పురుగుల మందులు బాగా పని చేసి పంట దిగుబడి బాగా వస్తే ఆ రైతు, ఆ వ్యాపారికి కృతజ్ఞతలు తెలుపుతుంటారు. మీరిచ్చి మందులతోనే మంచి దిగుబడి వచ్చిందని ఆ ఏడాదంతా చెప్పుకుంటూ ఉంటాడు. అలాగే చాలా మంది రైతులకు ఈ వ్యాపారంలో ఖాతాలు పెట్టాల్సి వస్తుంది. తమను సమయానికి ఆదకుంటూ, పంట నష్టపోకుండా చేసే వ్యక్తి అంటూ రైతులంతా వ్యాపారిని గౌరవ భావంతో చూస్తారు. అయితే ఈ వ్యాపారం మొదలుపెట్టేందుకు ఓ రూ.5 లక్షల పెట్టుబడితో పాటు పలు లైసెన్సులు అవసరం అవుతాయి.

# మీకు తెలియకుండా క్రెడిట్ కార్డులో డబ్బులు కట్ అయ్యాయా




ఇటీవల సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయి. సైబర్ నేరగాళ్ల బారిన పడి వేలు, లక్షలు కోల్పోయారంటూ నిరంతరం వార్తలు చూస్తూనే ఉంటాం. సైబర్ నేరగాళ్లు రోజుకో వినూత్న రీతిలో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. బ్యాంకు అకౌంట్లోని లక్షల రూపాయలను కొల్లగొట్టేస్తున్నారు. చివరికి మోసపోయాక సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించినా లాభం లేకుండా పోతుంది. విదేశాల నుంచి లేదా వేరే రాష్ట్రాల నుంచి సైబర్ నేరగాళ్లు ఇలాంటి మోసాలకు పాల్పడుతుండటంతో వారిని పట్టుకుని డబ్బులను రికవరీ చేయడం కూడా కష్టంగా మారుతుంది. దీంతో మోసపోయాక కాకుండా ముందుగానే జాగ్రత్త పడటం మంచిది. ఇటీవల క్రెడిట్ కార్డు మోసాలు మరింతగా పెరిగిపోతున్నాయి. మోసగించి క్రెడిట్ కార్డుల్లోని డబ్బులను దోచేస్తున్నారు. ఇలాంటి సమయంలో కొన్ని మార్గాల ద్వారా మనం డబ్బులు తిరిగి తెచ్చుకోవచ్చు.కార్డు బ్లాక్ చేయండిమీకు తెలియకుండా క్రెడిట్ కార్డులోని డబ్బులు విత్ డ్రా అయినప్పుడు వెంటనే కార్డ్ బ్లాక్ చేయండి. బ్యాంక్ మొబైల్ యాప్స్ లేకుండా ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్‌ల ద్వారా మీరు ఈ పని చేయవచ్చు. 24 గంటలు ఈ సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. మీరు ఏ క్షణమైనా కార్డను బ్లాక్ చేసుకోవచ్చు. మీ క్రెడిట్ కార్డు నుంచి అనధికార ట్రాన్సాక్షన్లు జరగకుండా ఇది ఉపయోగపడుతుంది.బ్యాంక్‌కు ఫిర్యాదు చేయండిమీ క్రెడిట్ కార్డు నుంచి మోసపూరిత లావాదేవీలు జరిగినప్పుడు వెంటనే మీ బ్యాంకుకు తెలియజేయండి. బ్యాంకులు వివాద ఫారమ్‌ను నింపమని అడుగుతాయి. వీరి ఆ ఫారమ్‌లో తేదీ, ఐడీ, చెల్లింపు ఆమోదించలేదని నిర్ధారించే వివరాలు వంటివి నమోదు చేయాలి. మీరు వివరాలు ఇవ్వగానే బ్యాంకు దర్యాప్తు చేపడుతుంది. ఒకవేళ మోసపూరిత లావాదేవీలు జరిగినప్పుడు నిర్ధారణ అయితే బ్యాంక్ మీకు సహాయపడుతుంది.అన్నీ ఫ్లాట్‌ఫామ్‌లపై ఫిర్యాదు చేయండిమీ కేసును త్వరగా పరిష్కరించడానికి మోసపూరిత లావాదేవీలు జరిగినప్పుడు అన్నీ అధికారిక ఫ్లాట్‌ఫామ్‌లపై ఫిర్యాదు చేయండి. బ్యాంక్ కస్టమర్ కేర్, యాప్స్, ఆన్‌లైన్ ఫ్లాట్ఫామ్, ఆర్‌బీఐ ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ, సమీప పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయండి. ఇలా ఫిర్యాదు చేయడం వల్ల మీకు త్వరగా పని జరుగుతుంది.సేవ్ చేసుకోండిమోసానికి సంబంధించిన ప్రతీ సమాచారాన్ని మీరు భద్రపర్చుకోండి. మెస్సేజ్‌లు, స్టేట్‌మెంట్, ఎఫ్ఐఆర్ కాపీలు, లావాదేవీల స్క్రీన్ షాట్‌లు, బ్యాంకు ఈ మెయిల్స్ వంటివి సేవ్ చేసి పెట్టుకోండి. ఈ రికార్డులు మీ క్లెయిమ్‌ను బలవంతం చేయడానికి ఉపయోగపడతాయి. అలాగే ఆర్‌బీఐ, బ్యాంక్ నిబంధనల ప్రకారం డబ్బులను తిరిగి పొందటంలో ఇవి సహాయపడతాయి. ఒకవేళ మోసపూరిత లావాదేవీ జరిగినట్లు నిర్ధారణ అయితే మీకు తిరిగి డబ్బులు పొందే అవకాశం ఉంటుంది.

# హోమ్ లోన్ తీసుకుంటున్నారా




పెళ్లి చేసి చూడు.. ఇల్లు కట్టి చూడు అని అంటారు పెద్దలు. ఎందుకంటే ఆ రెండు అత్యంత ఖర్చుతో కూడుకున్న పనులు. జీవితంలో ప్రతీఒక్కరికీ మంచి ఇల్లు కట్టుకుని కుటుంబసభ్యులతో హాయిగా గడపాలనే ఆశ ఉంటుంది. కానీ కొత్త ఇంటిని నిర్మించాలంటే లక్షలకు లక్షలు ఖర్చు అవుతాయి. ఇక మధ్య తరగతి ప్రజలకు అయితే సొంతింటి కల అనేది పెద్ద కష్టంగా మారుతుంది. ధరలు పెరిగిపోవడంతో సొంత ఇళ్లు కట్టుకోవాలనేది పెద్ద కలగానే మారిపోయింది. అయితే సొంత ఇల్లు నిర్మించుకోవడానికి చాలామంది బ్యాంకుల నుంచి హోమ్ లోన్ తీసుకుంటూ ఉంటారు. బ్యాంకులు తక్కువ వడ్డీ రేటుకే హోమ్ లోన్ ఆఫర్ చేస్తున్నాయి. అయితే హోమ్ లోన్ తీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తెలుసుకోవాలంటున్నారు బ్యాకింగ్ రంగ నిపుణులు.క్రెడిట్ హోమ్ లోన్ దాదాపు అన్నీ బ్యాంకులు ఆఫర్ చేస్తున్నాయి, కొత్త ఇల్లు కట్టుకోవాలనుకునేవారు డాక్యుమెంట్స్ సమర్పించి బ్యాంకుల నుంచి లోన్ పొందవచ్చు. అయితే బ్యాంకు లోన్ తీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. తక్కువ వడ్డీ రేటు ఏ బ్యాంకులో ఉంది.. ?ప్రాసెసింగ్ ఫీజు వివరాలు ఏంటి? అనేవి తెలుసుక్కోవాలి.స్కోర్‌హోమ్ లోన్ తీసుకోవాలంటే ముందుగా మీ క్రెడిట్ స్కోర్ చెక్ చేసుకోండి. మీ సిబిల్ స్కోర్ ఆధారంగా హోమ్ లోన్‌పై ఎంత వడ్డీ నిర్ణయించాలనేది బ్యాంకులు నిర్ణయిస్తాయి. మీ క్రెడిట్ స్కోర్ ఎక్కువగా ఉంటే తక్కువ వడ్డీ.. తక్కువగా ఉంటే ఎక్కువ వడ్డీ ఉంటుంది. అధిక మొత్తంలో లోన్ కావాలంటే క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువగా ఉండాలి. తక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే మీకు హోమ్ లోన్ ఇవ్వకపోవచ్చు.వడ్డీ రేటుహోమ్ లోన్లకు వడ్డీ రేటు తక్కువగానే ఉంటుంది. కానీ మీరు లోన్ తీసుకోవాలనుకున్నప్పుడు తక్కువ వడ్డీ రేటును ఏ బ్యాంకులు ఆఫర్ చేస్తున్నాయనేది ఒకసారి తెలుసుకోండి. వడ్డీ రేటు 0.5 శాతం ఎక్కువ ఉన్నా సరే.. మీ వడ్డీలో చాలా వ్యత్యాసం ఉంటుంది. దీంతో అన్ని బ్యాంకుల వడ్డీ రేట్లను చెక్ చేసి ఏ బ్యాంకు తక్కువ వడ్డీ రేటుకు ఇస్తుంటే ఆ బ్యాంకులో తీసుకోండి.ప్రాసెసింగ్ ఫీజుఇక హోమ్ లోన్ తీసుకున్నప్పుడు లోన్ మంజూరు చేయడానికి ప్రాసెసింగ్ ఫీజును బ్యాంకులు వసూలు చేస్తాయి. మీరు తీసుకున్న లోన్‌పై 0.5 శాతం నుంచి 1 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీజులు వసూలు చేస్తున్నాయి. కొన్ని బ్యాంకులు అయితే మీరు ఎంత లోన్ తీసకుంటున్నారనేది సంబంధం లేకుండా ఫ్లాట్ ప్రాసిసెంగ్ ఫీజు వసూలు చేస్తున్నాయి.

# ‘స్పిరిట్’లో ఐటమ్ బాంబ్



రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ అనగానే అంచనాలు ఏ రేంజ్ లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మాస్, యాక్షన్, వయొలెన్స్.. ఇవే గుర్తొస్తాయి. కానీ ఈ సినిమాలో గ్లామర్ టచ్ కూడా గట్టిగానే ఉండబోతోందని తాజా సమాచారం. వంగా ప్లాన్ చేస్తున్న ఆ స్పెషల్ ఎలిమెంట్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. యాక్షన్ కు కాస్త విరామం ఇస్తూ, ఆడియన్స్ ను ఉర్రూతలూగించడానికి ఒక క్రేజీ ప్లాన్ వేశారు. పాన్ ఇండియా సినిమా అన్నాక ఒక స్పెషల్ సాంగ్ ఉండటం ఈ మధ్య కామన్ అయిపోయింది. అదిరిపోయే బీట్స్, మాస్ స్టెప్పులు ఉంటేనే ఆడియన్స్ కు ఆ కిక్ వస్తుంది. ఇప్పుడు ‘స్పిరిట్’లో కూడా అలాంటి ఒక మాస్ నంబర్ ను ప్లాన్ చేశారట. దీనికోసం టాలీవుడ్ భామలను కాకుండా, బాలీవుడ్ నుంచి ఒక టాలెంటెడ్ అండ్ గ్లామరస్ బ్యూటీని రంగంలోకి దింపుతున్నట్లు తెలుస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం.. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ బ్యూటీ హుమా ఖురేషిని సంప్రదించినట్లుతెలుస్తోంది. గ్లామర్ తో పాటు నటనలోనూ మంచి గుర్తింపు ఉన్న హుమా, ప్రభాస్ పక్కన చిందేస్తే ఆ జోష్ వేరే లెవెల్ లో ఉంటుంది. ఆమె కూడా ఈ భారీ ప్రాజెక్ట్ లో భాగం కావడానికి, ముఖ్యంగా ప్రభాస్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి సానుకూలంగా స్పందించిందని టాక్. హుమా ఖురేషికి సౌత్ ఇండస్ట్రీ కొత్తేమీ కాదు. గతంలో రజినీకాంత్ ‘కాలా’, అజిత్ ‘వలిమై’ వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఒక పూర్తి స్థాయి మాస్ మసాలా సాంగ్ లో, అదీ ప్రభాస్ లాంటి కటౌట్ పక్కన ఆడిపాడటం అంటే ఆమె క్రేజ్ మరింత పెరగడం ఖాయం. సందీప్ వంగా మార్క్ టేకింగ్ లో ఈ పాట ఎంత వెరైటీగా, ఎంత బోల్డ్ గా ఉంటుందో అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రభాస్ ఇప్పటికే బల్క్ డేట్స్ ఇచ్చి ఫుల్ బిజీగా ఉన్నారు. ఈ స్పెషల్ సాంగ్ ను షూట్ చేయడానికి త్వరలోనే ఒక ప్రత్యేకమైన సెట్ వేయనున్నారట. మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఇప్పటికే దీనికోసం ఒక క్యాచీ ట్యూన్ రెడీ చేశారని, అది థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమని ఇన్ సైడ్ టాక్. ‘స్పిరిట్’లో యాక్షన్ తో పాటు గ్లామర్ డోస్ కూడా దట్టించారని అర్థమవుతోంది. హుమా ఖురేషి ఎంట్రీ వార్త నిజమైతే, మాస్ ఆడియన్స్ కు పండగే. సీరియస్ పోలీస్ డ్రామాలో ఈ స్పెషల్ సాంగ్ ఏ సందర్భంలో వస్తుందో, వీరిద్దరి కెమిస్ట్రీ స్క్రీన్ పై ఎలా పండుతుందో చూడాలంటే సినిమా వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.

# ‘కాంతార’పై కామెడీ.. వివాదంలో రణ్‌వీర్ సింగ్!



బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ వివాదంలో చిక్కుకున్నారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ‘కాంతార’ సినిమాలోని కీలక సన్నివేశాన్ని అనుకరిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీంతో కన్నడిగులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా ముగింపు వేడుకలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన రణ్‌వీర్, ‘కాంతార’లో రిషబ్ శెట్టి నటన అద్భుతమని ప్రశంసించారు. ముఖ్యంగా దైవం ఆవహించిన సన్నివేశాలు బాగున్నాయని అన్నారు. అయితే, ఆ తర్వాత స్టేజ్‌పై ‘కాంతార’లో ఫేమస్ అయిన ‘ఓ’ అనే శబ్దాన్ని కామెడీగా చేసి చూపించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న రిషబ్ శెట్టి కొంత అసౌకర్యానికి గురైనట్లు వీడియోలో స్పష్టంగా కనిపించింది.ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు రణ్‌వీర్‌ను తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. కన్నడిగులు ఎంతో పవిత్రంగా భావించే దైవానికి సంబంధించిన సన్నివేశాన్ని అపహాస్యం చేయడం సరికాదని మండిపడుతున్నారు. వెంటనే ‘కాంతార’ చిత్ర బృందానికి క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఆయన నటిస్తున్న ‘ధురంధర్’ సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు.ఇక రణ్‌వీర్ సింగ్ హీరోగా నటిస్తున్న ‘ధురంధర్’ సినిమా డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉంది. ఈ కొత్త వివాదం నేపథ్యంలో సినిమా విడుదలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై రిషబ్ శెట్టి ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

# ‘దండోరా’ మ్యూజికల్ జర్నీ షురూ.. ఆకట్టుకుంటున్న ‘పిల్లా’ సాంగ్



శివాజీ, నవదీప్, నందు, బిందు మాధవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ‘దండోరా’. ఈ సినిమా నుంచి మ్యూజికల్ ప్రమోషన్లు మొదలయ్యాయి. ఇందులో భాగంగా తొలి పాట ‘పిల్లా’ సాంగ్’ లిరికల్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటకు ఆడియన్స్ నుంచి విశేష స్పందన వస్తోంది.మార్క్ కె రాబిన్ స్వరపరిచిన ఈ మెలోడీని అనురాగ్ కులకర్ణి, ఆదిత్య భవరాజు ఆలపించగా, పూర్ణాచారి సాహిత్యం అందించారు. టీ-సిరీస్ మ్యూజిక్ ద్వారా ఈ పాట విడుదలైంది.ఈ పాట కథలో చాలా కీలకమైన సందర్భంలో వస్తుంది. హీరో ప్రేమను హీరోయిన్ మాటల్లో చెప్పకుండా, పరోక్షంగా అంగీకరించే సున్నితమైన సన్నివేశాన్ని ఈ పాట ద్వారా చూపించారు. మృదువైన జానపద బాణీలో, సంభాషణ రూపంలో సాగే సాహిత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. జేడీ మాస్టర్ అందించిన కొరియోగ్రఫీ కూడా పాటలోని భావానికి తగ్గట్టుగా సింపుల్ స్టెప్స్‌తో ఉంది.లిరికల్ వీడియోలో రవికృష్ణ, మణిక చిక్కాల మధ్య కెమిస్ట్రీ సహజంగా పండింది. వారి హావభావాలు, టైమింగ్ పాటకు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. మురళీకాంత్ దేవసోత్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వెంకట్ ఆర్. శకమూరి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. డిసెంబర్ 25న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# ‘మన శంకర వరప్రసాద్ గారు’... చిరంజీవి, వెంకటేశ్ కలిసి స్టెప్పులేయడం ఇదే ఫస్ట్ టైమ్!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న చిత్రం ‘మన శంకర వర ప్రసాద్ గారు’. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, చిత్ర యూనిట్ ఒక అదిరిపోయే అప్‌డేట్‌తో ముందుకొచ్చింది. ఈ చిత్రంలోని ఓ ప్రత్యేక గీతంలో మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేశ్ కూడా కలిసి స్టెప్పులేస్తున్నారు. గచ్చిబౌలిలో వేసిన భారీ సెట్‌లో ఈ పాట చిత్రీకరణ జరుగుతోంది.సినిమా చరిత్రలో చిరంజీవి, వెంకటేశ్ కలిసి డ్యాన్స్ చేయడం ఇదే తొలిసారి కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అందించిన ఎలక్ట్రిఫైయింగ్ బీట్స్‌కు, 500 మందికి పైగా డ్యాన్సర్లతో ఈ పాటను ఎంతో గ్రాండ్‌గా చిత్రీకరిస్తున్నారు. సెట్‌లో ఇద్దరు స్టార్ హీరోల మధ్య ఉన్న స్నేహపూర్వక వాతావరణం, వారి ఎనర్జీ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఓ కీలకమైన అతిథి పాత్రలో కనిపించనున్నారు. చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, ‘సైరా నరసింహారెడ్డి’, ‘గాడ్‌ఫాదర్’ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న మూడో సినిమా ఇది. త్వరలోనే చిరంజీవి, నయనతారపై చిత్రీకరించిన ఒక రొమాంటిక్ పాటను విడుదల చేసేందుకు కూడా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# జాతీయ అవార్డు డైరెక్టర్ పై చరణ్ ఆసక్తి!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కోసం ఎంతో మంది డైరెక్టర్లు క్యూలో ఉన్నారు. దాదాపు టాలీవుడ్ లో స్టార్ డైరెక్టర్లు ంఅంతా చరణ్ తో ఒక్క సినిమా అయినా తీయాలని వెయిట్ చేస్తున్నారు. త్రివిక్రమ్ ..వంశీ పైడిపల్లి, సుకుమార్, సందీప్ రెడ్డి వంగా, సురేందర్ రెడ్డి ఇలా పేరున్న చాలా మంది క్యూలో ఉన్నారు. చరణ్ డేట్లు ఇస్తే ఇప్పటికిప్పుడు పట్టాలెక్కించడానికి సిద్ధంగా ఉన్న డైరెక్టర్లే వీళ్లంతా. వీళ్లు గాక టైర్ 2 హీరోలతో బ్లాక్ బస్టర్లు అందుకున్న డైరెక్టర్లు కూడా చాలా మంది ఎదురు చూస్తున్నారు. వీళ్లందరితో చరణ్ సినిమా తీయడానికి చాలా సమయం పడుతుంది.ప్రస్తుతం తాను ఉన్న బిజీలో ఏడాదికి ఒక సినిమా కూడా రిలీజ్ చేయలేకపోతున్నాడు. గ్లోబల్ స్థాయిలో పేరు రావడంతో రెండేళ్లకు ఒక సినిమా చొప్పున చేస్తున్నాడు. అంతటి బిజీ స్టార్ యువ డైరెక్టర్ సందీప్ రాజ్ ని కలిసిన సందర్భంలో మంచి స్టోరీ ఉంటే చెప్పమని అడిగారుట. ఈ విషయాన్ని సందీప్ రాజు తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ప్రస్తుతం సదీప్ రాజ్ తెరకెక్కించిన %-%మోగ్లీ%-% ప్రచారం పనుల్లో భాగంగా %-%ధృవ%-% టైమ్ లో చరణ్ ని కలిసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నాడు. %-%ధృవ%-% టైమ్ లోనే మంచి కథ ఉంటే చెప్పు అని అడిగారుట చరణ్.

అంత పెద్ద స్టార్ తనని స్టోరీ అడగడంతో ఎంతో సంతోషానికి, ఆశ్చర్యానికి గురయ్యానన్నాడు. %-%కలర్ ఫోటో%-%తో సందీప్ రాజ్ దర్శకుడిగా వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. విమర్శకుల ప్రశంసలందుకున్న చిత్రంగా నిలిచింది. ఆ సినిమాకు ఏకంగా జాతీయ అవార్డు కూడా వచ్చింది. దీంతో సందీప్ రాజ్ కు దేశ వ్యాప్తంగా గుర్తింపు దక్కింది. దీంతో అవకాశాలు బాగానే వచ్చాయి. కానీ తాను మాత్రం తొందరడపడకుండా ఆచితూచి వ్యవ హరిస్తున్నాడు. జాతీయ స్థాయిలో వచ్చిన పేరును చెడగొట్టకుండా తాజా చిత్రం %-%మోగ్లీ%-% తీసినట్లు తెలిపాడు.

ఇందులో హీరోగా యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల నటిస్తున్నాడు. %-%బబుల్ గమ్%-% సినిమాతో రోషన్ హీరోగా పరిచయమైన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా నిరుత్సాహ పరిచింది. దీంతో సందీప్ రాజ్ చెప్పిన మోగ్లీ కథ నచ్చడంతో ఆ ద్వయం పట్టాలెక్కింది. అలాగే సందీప్ రాజ్ నటుడిగా కూడా రెండు సినిమాలు చేస్తున్నట్లు తెలిపాడు. ఈ సినిమా కంటే ముందే ఓ స్టార్ హీరోకి స్టోరీ చెప్పినట్లు కూడా వార్తలొచ్చాయి. వాటిపై కూడా స్పం దించాడు. ఆ స్టార్ తో కచ్చితంగా సినిమా ఉంటుందని..అది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని తెలిపాడు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701643